RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 06 నవంబర్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:132

## విద్యుత్ సబ్ స్టేషన్ లకు శ్రీకారం చుట్టిన డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క



పరిగి లో రూ. 788 కోట్ల నిధులతో విద్యుత్ సబ్ స్టేషన్ లకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.

ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గం లోని అన్ని మండలాలకు

విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పట్నం మహేందర్ రెడ్డి.

పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎప్పీ నారాయణ రెడ్డి, ట్రాన్స్ సీఎండీ కృష్ణ భాస్కర్.చేవెళ్ల మండలం మిర్జాగూడ ప్రమాద మృతులకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించిన సభ.

## వరంగల్ మార్కెట్‌లో పత్తి సంచులు తడిచిన ఘటనపై విచారణకు మంత్రి తుమ్మల ఆదేశం



వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో 04.11.2025న భారీ వర్షం కారణంగా పత్తి సంచులు తడిచిన ఘటనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు విచారణ ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీ భాయి గారి సూచనలతో రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ విచారణ నిర్వహించారు. విచారణలో 7329 బస్తాల పత్తిలో 59 బస్తాలు మాత్రమే తడిసినట్లు తేలింది. తడిసిన పత్తిని సిబ్బంది సహాయంతో ఆరబెట్టి అదే రోజున కొనుగోలు చేశారు.

విచారణ నివేదిక ప్రకారం రైతులకు ఎటువంటి ఆర్థిక నష్టం జరగలేదు.

రీజనల్ జాయింట్ డైరెక్టర్ నివేదికను మంత్రి గారికి సమర్పించిన మార్కెటింగ్ డైరెక్టర్











**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా పి. సుదర్శన్ రెడ్డి బుధవారంనాడు ఉదయం సచివాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి కి పలువురు మంత్రులు పొన్నం ప్రభాకర్ ,వాకేటీ శ్రీహరి, తుమ్మల నాగేశ్వరరావు, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కూమార్ గౌడ్, షబ్బీర్ అలీ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,శాసన సభ్యులు తదితరులు అభినందనలు తెలియజేశారు

# హైదరాబాద్ అభివృద్ధిపై రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

**బహిరంగ చర్చకు రా! రెండేండ్ల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై తేల్చుకుందాం**

**ఎవరు ఎంత అభివృద్ధి చేశారో రేవంత్ చర్చకు రెడీనా: కేటీఆర్ సవాల్**

**'సీఎం అంటే చీఫ్ మినిస్టర్.. కట్టింగ్ మినిస్టర్ కాదు': కేటీఆర్ మండిపాటు**

**కమాండ్ కంట్రోలా, గాంధీ భవనా, అసెంబ్లీనా? ఎక్కడైనా సిద్ధం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




హైదరాబాద్‌లో ఎవరు ఎంత అభివృద్ధి చేశారో దమ్ముంటే చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. జూబ్లీహిల్స్‌లో ఓడిపోతామనే రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్లో ఏదేదో మాట్లాడుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి ఆయన భాషలో ఆయనకు అర్థమైయేటట్లు చెప్పే సత్తా తమకు ఉందని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి మమ్మల్ని తిట్టినా.. మేం మాత్రం గౌరవంగానే మాట్లాడుతామని స్పష్టం చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో.. రెండేళ్లలో రేవంత్ ప్రభుత్వం ఏం చేసిందో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించిన ఆయన.. దీంతో చెత్త ఎవరిది.. సత్తా ఎవరిదో తేలిపోతుందని అన్నారు.

హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన అంశాలను కేటీఆర్ ప్రస్తావించారు. హైదరాబాద్‌లో 42 ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించాం.. తమ హయాంలో స్టార్ట్ చేసినవాటికే కాంగ్రెస్ రిబ్బన్ కట్ చేసిందని వివరించారు. అవి కాకుండా.. కొత్తగా ఈ రెండేళ్లలో ఒక్క రోడ్డు అయినా నిర్మించావా అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. కొత్త రోడ్ల సంగతి తర్వాత.. కనీసం రోడ్లపై పడిన గుంతలైనా పూడ్చారా అని నిలదీశారు. నగర ప్రజలకు మళ్లీ వాటర్ ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి వచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కాంగ్రెస్ నేతలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

హైదరాబాద్‌లో శానిటేషన్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ కూడా సీఎంగా ఒక ఏరియాను ఎంచుకొని అక్కడ శానిటేషన్ పనులు పర్యవేక్షించారని గుర్తు చేశారు. స్వచ్ఛ్ హైదరాబాద్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి.. వేలాది స్వచ్ఛ్ ఆటోలను ప్రవేశపెట్టామని అన్నారు. ఇప్పుడు కనీసం ఒక్క ఆటోనైనా ప్రవేశపెట్టారా అని ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తమ హయాంలో ప్రతి రోజు 7.5 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించామని వెల్లడించారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు సాధించామని తెలిపారు. బెస్ట్ క్వాలిటీలో నెంబర్ వన్ సిటీగా హైదరాబాద్‌కు అవార్డు వచ్చిందని చెప్పారు. తమ ప్రభుత్వం ఉన్నప్పుడే %బాచీణా%ని కూడా స్టార్ట్ చేసినట్లు తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ హైదరాబాద్‌ను క్లీన్‌సిటీగా మారిస్తే.. ఇప్పుడు దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మురికికూపంగా మార్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇక.. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఒక్క హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించిదని గుర్తు చేశారు కేటీఆర్. ఈ రెండేళ్లలో ఒక్క ఇళ్లైనా కట్టారా అని ప్రశ్నించారు. దమ్ముంటే దీనిపై చర్చకు రావాలని రేవంత్ రెడ్డికి చాలెంజ్ చేశారు కేటీఆర్. కాంగ్రెస్ సర్కార్ ఒక్క ఇల్లు కట్టకపోగా.. వేలాది ఇళ్లను హైడ్రా పేరుతో ఈ ప్రభుత్వం కూలగొట్టిందని ఫైరయ్యారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రోను పూర్తి చేసింది కూడా తమ ప్రభుత్వమేనని కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మెట్రో సీఎఫ్‌వో, ఎల్ అండ్ టీ సీఎఫ్‌వోలను బెదిరిస్తోందని ఫైరయ్యారు. కాంగ్రెస్ బాధ తట్టుకోలేక, వాళ్ల బెదిరింపులకుతాళలేకఎంతమంది పారిశ్రామికవేత్తలు పారిపోయారో చర్చకు సిద్ధమా అని నిలదీశారు.

ఇక.. కరెంటు విషయంలోనూ కాంగ్రెస్ తీరును ఎండగట్టారు కేటీఆర్. కాంగ్రెస్ హయాంలో వారానికి రెండు, మూడు రోజులు పవర్ హాలిడేస్ ఉంటే.. తాము అధికారం చేపట్టిన తర్వాత 24 గంటలు కరెంటు ఇచ్చామని గుర్తు చేశారు. ఎల్‌ఈడీ బల్బులతో తెలంగాణను దేదీప్యమానంగా చేశామని.. కానీ ఈ రెండేళ్లలో రేవంత్ సర్కార్ ఒక్క ఎల్‌ఈడీ అయినా పెట్టిందా అని ప్రశ్నించారు. ఎవరి హయాంలో విద్యుత్ వెలుగులు కొనసాగాయో.. ఎవరి హయాంలో విద్యుత్ కోతలతో ఇబ్బంది పడ్డారో చర్చిద్దామా అని సవాల్ విసిరారు కేటీఆర్.

కాంక్రీట్ జంగిల్‌లో కొత్తగా లంగ్ స్పేస్‌లు ఏర్పాటు చేసిన ఘనత తమదే అన్నారు కేటీఆర్. ప్రతి గ్రామంలో నర్సరీలు పెట్టి.. 16వేల నర్సరీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మీ ప్రభుత్వంలో కొత్తగా ఒక్క నర్సరీ కూడా పెట్టకపోగా.. ఉన్న చెట్లను నరికేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు.. రూ.10వేల కోట్లకు కక్కుర్తిపడి %ఎజఖ%లో జీవవైవిధ్యాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. ఐటీ ఉద్యోగాలను కూడా మూడు లక్షల నుంచి 9 లక్షలకు పెంచామని గుర్తు చేశారు.

శాంతిభద్రతల విషయంలోనూ కాంగ్రెస్ పనితీరు ఏంటో బయటపెట్టారు కేటీఆర్. బీఆర్ఎస్ హయాంలో సీసీ కెమెరాలు పెట్టి కేసీఆర్ హైదరాబాద్‌లో శాంతి భద్రతలు పెంపొందిస్తే.. ఇప్పుడు సైబరాబాద్‌లో 41 శాతం, హైదరాబాద్‌లో 60 శాతం క్రైమ్ రేటు పెరిగిందని వెల్లడించారు. డే లైట్ మర్డర్లు పెరిగాయని అన్నారు. ఇదంతా ప్రభుత్వ వైఫల్యం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. మహారాష్ట్రలోని ముంబై పోలీసులు.. హైదరాబాద్‌లోని చర్లపల్లిలో వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుకున్నారంటే అంతకంటే అవమానం ఉంటుందా అని అన్నారు.

ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సూటిగా సవాల్ విసిరారు. దమ్ముంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో లెక్కలు చెప్పి ఓట్ల అడగాలని చాలెంజ్ విసిరారు. దీనిపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి తాము సిద్ధమని సవాల్ విసిరారు. చర్చించడానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సిద్ధమా అని ప్రశ్నించారు. ప్లేస్, టైమ్ వాళ్లు చెప్పినా సరే.. తమను చెప్పమన్నా సరే అని అన్నారు.. కమాండ్ కంట్రోల్ సెంటరైనా.. గాంధీభవన్ అయినా.. అసెంబ్లీలో చర్చ పెట్టినా తాము ఈ విషయాలపై చర్చించడానికి రెడీగా ఉన్నామని తేల్చిచెప్పారు.

మరోవైపు.. రేవంత్ రెడ్డి, మోదీ మధ్య మంచి ఫెవికాల్ బంధం ఉందన్నారు కేటీఆర్. తెలంగాణలో కాంగ్రెస్–బీజేపీ జాయింట్ ప్రభుత్వం నడుస్తోందని తెలిపారు. సీబీఐ, ఈడీ వంటి సంస్థలను రాహుల్ గాంధీ విమర్శిస్తే.. అదే సంస్థలను రేవంత్ నమ్ముతారని వెల్లడించారు. ఇక.. మైనార్టీలను అవమానించినందుకు గాను రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు కేటీఆర్. లేదంటే కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అటు.. ఫార్ములా ఈ కేసులోనూ గవర్నర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇచ్చినా, చార్జ్‌షీట్‌లో విషయం లేకపోవడం వల్ల దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టేసిందని తేల్చిచెప్పారు. తనపై చేసిన ఆరోపణల విషయంలో.. దమ్ముంటే ఈ ప్రభుత్వం తనను అరెస్ట్ చేయాలని చెప్పారు. అంతేకాకుండా.. తాను లై డిటెక్టర్ టెస్టుకు కూడా సిద్ధమే అని.. రేవంత్ రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. దీంతో ఎవరు దొంగనో తేలిపోతుంది కదా అని చెప్పారు. ప్రతి విషయంలోనూ పచ్చి అబద్ధాలు చెబుతున్న కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజాబలం

06 నవంబర్ 2025 గురువారం

# దిగొస్తున్న అగ్రరాజ్యం...

రాబోయే పదేళ్లలో రక్షణ రంగంలో సహకారం పెంపొందించుకోవడానికి వీలైన మౌలిక విధానంపై భారత్, అమెరికా మధ్య ఒక ఒప్పందం కుదిరింది.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సేత్, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మధ్య కౌలాలంపుర్‌లో జరిగిన సమావేశం తర్వాత ఈ ఒప్పందాన్ని ప్రకటించారు.'ఈ ఒప్పందం సమన్వయం, సమాచార మార్పిడి, సాంకేతిక సహకారాన్ని పెంపొందిస్తుంది. ప్రాంతీయ స్థిరత్వాన్ని పెంచుతుంది. సంఘర్షణలు పెరగకుండా నివారిస్తుంది' అని పీట్ హెగ్సేత్ ఎక్స్‌లో రాశారు.అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్, భారత్‌పై 50 శాతం సుంకాలు విధించాక, ఉద్రిక్తంగా మారిన సంబంధాలను చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నవేళ, రెండుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి తుదిరూపు ఇచ్చే ప్రయత్నాల్లో ఉన్న సమయంలో ఈ ఒప్పందం కుదిరింది.ట్రంప్ టారిఫ్‌లలో రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేసినందుకు జరిమానాగా విధించిన 25 శాతం కూడా కలిసి ఉంది.'ఇప్పటికే బలంగా ఉన్న మన రక్షణ భాగస్వామ్యంలో ఈ ఒప్పందం ఒక కొత్త శకానికి నాంది పలుకుతుంది. ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ అనేది మూల స్తంభంగా ఉంటుంది. స్వేచ్ఛాయుత, బహిరంగ, నియమ నిబంధనలకు కట్టుబడి ఉండే ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని సురక్షితంగా మార్చడానికి ఈ ఒప్పందం చాలా ముఖ్యం' అంటూ భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ ఒప్పందం గురించి సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.రెండు దేశాల మధ్య టారిఫ్ వివాదాల ప్రభావం గురించి యురేషియా గ్రూప్ థింక్ ట్యాంక్ ప్రమిత్ పాల్ చౌధరీని బీబీసీ ప్రతినిధి షెర్లిన్ మోలాన్ ప్రశ్నించారు.'ఈ ఒప్పందం ఈ ఏడాది జులై-ఆగస్టులో పూర్తి కావాల్సింది. కానీ, పాకిస్తాన్‌తో సంఘర్షణను ముగించానంటూ ట్రంప్ చేసిన ప్రకటనలపై భారత్ అసంతృప్తి చెందడం వల్ల అది ఆలస్యమైంది' అని ప్రమిత్ పాల్ అన్నారు.రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాల శ్రేణిలో ఇది తాజా ఒప్పందమని ప్రమిత్ పాల్ వ్యాఖ్యానించారు.'ఈ ఒప్పందం రెండు దేశాల సైన్యాల మధ్య సమన్వయాన్ని పెంచుతుంది. భారత్‌కు సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. రక్షణ రంగంలో రెండు దేశాల సైన్యాలు కలిసి పనిచేయడం సులభమవుతుంది' అని ఆయన అన్నారు.ఇటీవలి కాలంలో భారత్, అమెరికా తమ రక్షణ సంబంధాలను బలోపేతం చేస్తున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించారు. ట్రంప్‌తో జరిగిన చర్చల్లో రక్షణ అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది.భారత్‌కు సైనిక సామగ్రి విక్రయాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతానని, దీంతో భారత్‌కు ఎఫ్-35 స్టెల్త్ యుద్ధ విమానాలు లభించే మార్గం తెరుచుకుంటుందని ట్రంప్ అన్నారు.కానీ అప్పటి నుంచి, రష్యా నుంచి చౌకగా భారత్ చమురును కొనడం, రష్యాతో భారత్‌కు ఉన్న దీర్ఘకాల రక్షణ సంబంధాలు ట్రంప్ ప్రభుత్వానికి ఆందోళన కలిగించే అంశాలుగా మారాయి.రెండు దేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం ఎంత ముఖ్యమైనదని సనా హష్మీని ఆయన అడిగారు.'ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ట్రంప్ ట్వీట్లకు, ఆయన సోషల్ మీడియా కార్యకలాపాలకు మనం చాలా ప్రాముఖ్యం ఇస్తున్నామని అనుకుంటున్నా. వీటి ఆధారంగానే మనం భారత్-అమెరికా సంబంధాలను అంచనా వేస్తున్నాం. రెండు దేశాల మధ్య సంబంధాల్లో చీలిక ఏర్పడిందని చెబుతున్నాం. ఎవరైనా ఒక నాయకుడి మూలంగా ఒక రెండు దేశాల సంబంధాలు పెద్దగా ప్రభావితం కావు. ట్రంప్ పదవీకాలం ముగిసిన తర్వాత ఇప్పుడున్న పరిస్థితి మారుతుంది' అని సనా హష్మీ అభిప్రాయపడ్డారు.దక్షిణ కొరియాలో డోనల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమయ్యారు.చైనాపై విధించిన 'ఫెంటానిల్ టారిఫ్' లను కుదిస్తున్నట్లు ఆ సమావేశం తర్వాత ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ షీ జిన్‌పింగ్ కలుసుకున్నప్పటికీ వారిద్దరి మధ్య సంబంధాలు సానుకూల దిశలో వెళ్తున్నాయని మనం చెప్పలేం. చైనాను ఎదుర్కోవడానికి అమెరికాకు భారత్ సహాయం చాలా అవసరం. ఇప్పటికీ అమెరికా దృష్టిలో భారత్ ప్రాధాన్యం చెక్కుచెదరకుండా అలాగే ఉంది.భారత్ పట్ల అమెరికా ఇప్పటికీ సానుకూలంగా ఉందని చెప్పడానికి తాజాగా కుదిరిన ఈ ఒప్పందమే నిదర్శనం. సుంకాల వివాదం, రష్యాతో భారత్ సంబంధాల తర్వాత కూడా భారత్‌తో అమెరికా ఈ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ట్రంప్ ఏం చెప్పినా రెండు దేశాల మధ్య రక్షణ సంబంధాలు పెరుగుతూనే ఉంటాయి. ఈ ఒప్పందం భారత్ కంటే అమెరికాకే చాలా ముఖ్యమని భావిస్తున్నా' అని సనా హష్మీ అన్నారు.రష్యా ఇప్పటికీ భారత్‌కు ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఉంది. అయితే, భారత్ ఆయుధాల్లో వైవిధ్యాన్ని, దేశీయ సామర్థ్యాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నందున భారత రక్షణ కొనుగోళ్లలో రష్యా వాటా క్రమంగా తగ్గుతోంది.అమెరికా నుంచి చమురు, రక్షణ కొనుగోళ్లను పెంచడానికి సిద్ధంగా ఉన్నట్లు భారత్ ఇటీవల సంకేతాలు ఇచ్చింది.

ప్రస్తుతం భారత్, అమెరికా అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందంలో నిమగ్నమై ఉన్నాయి. నవంబర్‌లో ఒక ఒప్పందానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. చాలా కాలంగా దీనికోసం ఎదురుచూస్తున్నాయి.రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 'శిక్ష'గా అభివర్ణిస్తూ ఈ ఏడాది ఆగస్టులో భారత దిగుమతులపై అమెరికా 50% సుంకం విధించింది.భారత్ ఈ విషయంలో జాగ్రత్తగా స్పందించింది. దేశీయ వినియోగదారుల ప్రయోజనాల కోసమే చమురు కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొంది.రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ అతి త్వరలో గణనీయంగా తగ్గిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తనతో చెప్పారని ఇటీవలి కాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక సార్లు అన్నారు.భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు. నిరుడు రష్యా నుంచి 52.7 బిలియన్ డాలర్ల విలువైన ముడి చమురును కొనుగోలు చేసింది.

# ఓటు వేసేందుకు...

### 12 ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులు ఇవే!

### జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్

జీహెచ్ఎంసీ 05, నవంబర్ 2025:నవంబర్ 11వ తేదీన జరగనున్న జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ లో

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితలో పేరుండి ...

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ క్రింద చూపిన 12 ప్రత్యామ్నాయ ఫోటో ఐడి లలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు.

ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు.

ఆధార్, ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాల కార్యాలయం జారీ చేసిన

ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు,

నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్ఎఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా( RGI) జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్

కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత

మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలనీ జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు.

ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా.... ఈ 12 ఫోటో కార్డులో ఏ గుర్తింపు కార్డు ఉన్న ఓటు వేయవచ్చునని



జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు.

ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ గుర్తింపు కార్డు కాదు

పోలింగ్ కేంద్రం వివరాలు తెలియజేసేందుకు మాత్రమే

ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ లను ఓటర్లకు పంపిణీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ గుర్తింపు కార్డు కాదు అని స్పష్టం చేశారు.

ఓటు వేసే సమయంలో ఓటర్లు ఎపిక్ కార్డ్ కానీ, అది లేకుంటే ఈసీఐ సూచించిన 12 ప్రత్యామ్నాయ ఫోటో ఐడి కార్డులలో ఏదో ఒకటి తప్పనిసరిగా తీసుకుని వస్తేనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని పేర్కొన్నారు.

# పేదల కడుపు నింపడం మాకు గొప్ప విషయమే కేటీఆర్ - మంత్రి వాకిటి శ్రీహరి

మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

మూడు దశాబ్దాల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ చేసినా మొదటి ప్రభుత్వం

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

దళిత ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి





జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేసినందుకు కృతజ్ఞతగా వెంగళరావు నగర్ డివిజన్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా దళిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా మంత్రులు వాకిటి శ్రీహరి,తుమ్మల నాగేశ్వరరావు,అడ్లూరి లక్ష్మణ్ హాజరయ్యారు.ఈ సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన వజ్రాయధం ఓటని,ఆ ప్రాంత ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించే వారికి ఓటు వేస్తేనే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కుకు విలువ ఉంటుందని తెలిపారు.బి.ఆర్.ఎస్ కి 3పర్యాయాలు అధికారం ఇచ్చిన తరువాత కూడ ఈ ప్రాంతంలో మురికి కాలువలు, హై టెన్షన్ వైర్లు,తాగునీటి సమస్యలు ఎందుకు ఉన్నాయో ఒకసారి ప్రజలు ఆలోచించాలన్నారు.10 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఈప్రాంత అభివృద్ధికి బి.ఆర్.ఎస్ పార్టీ ఏం చేసిందని, ఇప్పుడు ఏదో చేస్తామని మాయమాటలు చెప్తున్నారని,ఈ మాయమాటలు చెల్లుబాటు అయ్యే రోజులు ఎప్పుడో పోయాయని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులను దుయ్యబట్టారు.కాంగ్రెస్ తోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి సాధ్యమని, ఇప్పటికే జూబ్లీహిల్స్ లో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు.గతంలో బి.ఆర్.ఎస్ పార్టీ వరి వేస్తే ఉరి అనింది కానీ కాంగ్రెస్ పార్టీ వరి వేస్తే సిరి అని గుర్తిస్తూ వరి పంటకు 2300 రూపాయలు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు.ప్రతి పేదవాడికి 6కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నామని,10 ఏళ్లలో బి.ఆర్.ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకపోగా పేద ప్రజల కడుపు నింపడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న రేషన్ కార్డులు చూసి వారు చేయనిది మేము చేస్తున్నామని ఓర్వలేక అహంకార ధోరణితో కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.ఇప్పటివరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దాదాపుగా 14వేల నూతన రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటుగా,అప్పటికే ఉన్న కొత్తగా 8వేల మందిని చేర్చడం జరిగిందన్నారు.ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపుగా 23,500 క్వింటాళ్ల సన్నబియ్యం పేదప్రజలకు సరఫరా చేశామన్నారు.దాదాపుగా 20వేల కుటుంబాలకు 1,14,206 పైగా గ్యాస్ సిలిండర్లు 500 కే ఇచ్చామన్నారు.దీంతో ప్రజలకు 3.6 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు.25,925 కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,మహిళా సాధికారతలో భాగంగా ఉచిత బస్ ప్రయాణం,ఆటో మొబైల్ వాహనాలు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ,పెట్రోల్ బంక్ నిర్వహణ మహిళా సంఘాలకు కేటాయించామన్నారు. బీద బడుగువర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,నేను ఈరోజు మంత్రి అయ్యానంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యం అయిందని స్పష్టం చేశారు.అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కులగణన చేశామన్నారు,3దశాబ్దాల ఎస్సీల చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణను అమలు చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.నవీన్ యాదవ్ గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి బాధ్యత మేము తీసుకుంటామని 11 తేదీన జరిగే పోలింగ్ లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మేడి పాపన్న,సతీష్ తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో లక్ష దీపాలతో కార్తీక పౌర్ణమి దీపోత్సవం.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు జరుగుతున్న కార్తీక మాస కార్యక్రమాలలో భాగంగా బుధవారం రోజున అనగా తేదీ: 05/11/2025 రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో భీమేశ్వర ఆలయం మరియు భీమేశ్వర సదన్ పరిసర ప్రాంతాలలో సామూహిక లక్ష దీపోత్సవ కార్యక్రమం అట్టహాసంగా, వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ కలెక్టర్ తో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మరియు వేములవాడ అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శేషాద్రినీ రెడ్డి, వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి, ఆర్డీవో రాధాబాయి, అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్తీకదీపం లో పాల్గొన్న సుహాసినిలకు ఆలయ అర్చకులు మరియు అధికారులు వాయనం ,పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, మరియు స్వామివారి చిత్రపటాలను అందజేశారు.

# నారా లోకేష్ లో ఎంత మార్పు



విజయవాడ, నవంబర్ 5, రాజకీయాల్లో ప్రతి అనుభవం అక్కరకు వస్తుంది. రాజకీయ పరిస్థితులు కూడా నేతలలో ఒక రకమైన మార్పునకు కారణం అవుతాయి. ఈ విషయంలో ఏపీ మంత్రి నారా లోకేష్ గురించి మనం ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. ఎలాంటి లోకేష్.. ఎలా మారారు అన్నది ప్రత్యర్థులకు తెలుసు. సొంత పార్టీ వారికి తెలుసు. ఏపీ ప్రజలకు తెలుసు. లోకేష్ ప్రతి మార్పును గమనిస్తున్నారు ఈ రాష్ట్ర ప్రజలు. వ్యతిరేకించిన వారే గౌరవిస్తున్నారు. వ్యతిరేకంగా ప్రచారం చేసిన వారి ఫిదా అవుతున్నారు. ఒక నాయకుడికి ఇంతకంటే ఏం కావాలి. గోల్డెన్ స్పూన్ తో పుట్టే నాయకుడి కంటే.. గ్రౌండ్ లెవెల్ నుంచి కష్టాలు ఎదురొడ్డి నిలిచేవాడే నిజమైన నాయకుడిగా అవతరిస్తాడు. అటువంటి ఛాన్స్ వచ్చింది నారా లోకేష్ కు. తాత ఎన్టీఆర్ మాజీ ముఖ్యమంత్రి. తండ్రి చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పదవి అలంకరించిన వారు. మామ బాలకృష్ణ తెలుగు సినిమా ఇండస్ట్రీలో టాప్ మోస్ట్ యాక్టర్. అటువంటి నారా లోకేష్ ఎంట్రీ ఎలా ఉండాలి. తండ్రి చంద్రబాబు గ్రాండ్ ఎంట్రీ ఇవ్వగలిగారు. కానీ అంతే మించి రాజకీయ ప్రత్యర్థులను ఇచ్చారు. కానీ వాటన్నింటినీ దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు నారా లోకేష్.2024 ఎన్నికల వరకు లోకేష్ పై ఎవరికీ నమ్మకం లేదు. చివరకు సొంత పార్టీ శ్రేణులకు సైతం ఏదో ఒక మూల అపనమ్మకం. రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమై వచ్చారు. సొంత పార్టీతో పాటు ప్రజలలో చిన్నపాటి ముద్రతో బయలుదేరారు లోకేష్. కానీ కేంద్ర పెద్దలతో మమేకం అయిన తీరు, తన తండ్రి అక్రమ అరెస్టు సమయంలో తపన పడిన తీరు, కూటమి కట్టడంలో వ్యవహరించిన తీరు, అధికారంలోకి వచ్చిన తరువాత పాలనతో పాటు పార్టీ పై ముద్ర చాటిన తీరు? ఇలా ప్రతి అంశంలోనూ పై చేయి సాధిస్తూ వచ్చారు. ఇప్పుడు నారా లోకేష్ అంటే ఒక శక్తి, ఒక వ్యవస్థ అన్నట్టు మార్చుకున్నారు.లోకేష్ తీసుకున్న నిర్ణయం అద్భుతంగా ఉంటుంది. తనను తాను భావి నాయకుడిగా ఆవిష్కరించుకునే తీరు కూడా ఆకట్టుకుంటుంది. నిర్ణయాల్లో తప్పుడు వ్యవహారాలు ఉండవు. ఒకరి ప్రభావం కూడా ఉండదు. ఇటీవల జరిగిన రెండు ఘటనలే దానికి ఉదాహరణ. కాశీబుగ్గ లో ఓ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. పదిమంది చనిపోయారు. అక్కడ గుడి కట్టింది ఓ సామాన్య భక్తుడు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రతి ఒక్కరికి తిరుమల మాదిరిగా దర్శనం కల్పించాలన్న లక్ష్యంతో నిర్మించారు. కానీ ఈ ఘటన జరిగిన తర్వాత సదరు ఆలయ వ్యవస్థాపకుడు పై కేసు పెట్టాలని ఒత్తిడి పెరిగింది. అరెస్టు చేయాలన్న డిమాండ్ వచ్చింది. కానీ అందుకు అంగీకరించలేదు లోకేష్. అది సహేతుకం కాదని తేల్చేశారు. ఇటువంటి ప్రైవేటు దేవాలయాల విషయంలో ఒక వ్యవస్థను తేవాలని మాత్రమే చూశారు. సొంత పార్టీతోపాటు ప్రత్యర్థి పార్టీల ఒత్తిడికి ఎంత మాత్రం తలవంచలేదు లోకేష్.ఏపీకి చెందిన భక్తులు తమిళనాడులోని ఆలయాల సందర్శనకు వెళ్లారు. ప్రత్యేక బస్సులు వెళ్లారు. అక్కడి అల్లరి మూకాలతో పాటు ఆటో డ్రైవర్లు అడ్డగించారు. అల్లరి చేసే ప్రయత్నం చేశారు. ఆ సమస్య మంత్రి నారా లోకేష్ దృష్టికి వచ్చింది. ఇదో ప్రాంతీయ సమస్యగా మారుతుందని భావించారు లోకేష్. నేరుగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తో సంప్రదించారు. జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రాల మధ్య సమస్యగా మార్చవద్దని విజ్ఞప్తి చేశారు. ఉదయనిది స్టాలిన్ దీనికి సానుకూలంగా స్పందించారు. బస్సులో వెళ్ళిన ఏపీ భక్తులతో పాటు పర్యాటకులకు భద్రత కల్పించారు. ఈ రెండు ఘటనలు లోకేష్ భావి నాయకుడిగా ఊహించడానికి ఎంత మాత్రం తక్కువ కాదు అని తేలిపోయింది. ప్రజలకు పాలన అందించడం అంటే కేవలం హోదా అనుభవించడం కాదు. వారి కష్టసుఖాల్లో.. సుఖ దుఃఖాల్లో ఉండడం అని నిరూపించారు నారా లోకేష్. నిజంగా ఇది అభినందనీయమే. ఏపీకి ఒక భావి నాయకుడు లోకేష్ రూపంలో దొరికినట్టే.

# చంద్రబాబు సమిట్ కోసం పరుగులు

విజయవాడ, నవంబర్ 5, ఏపీ సీఎం చంద్రబాబు కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. ఏడుపదుల వయసులో కూడా.. ఆయన కష్టపడుతున్న తీరు అభినందనీయమే. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. ఆయన సతీమణి భువనేశ్వరికి అత్యుత్తమ అవార్డులు వచ్చాయి. ఆ అవార్డుల స్వీకరణకు గాను ఆయన సతీమణితో కలిసి లండన్ వెళ్లారు. అదే సమయాన్ని చంద్రబాబు సద్వినియోగం చేసుకుంటున్నారు. వచ్చే నెలలో విశాఖ వేదికగా జరగనున్న పెట్టుబడుల సదస్సుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను స్వాగతిస్తున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థలను ఆహ్వానిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు గత కొద్దిరోజులుగా చేస్తున్న పెట్టుబడుల ప్రయత్నాలపై ఏపీవ్యాప్తంగా సంతృప్తి కనిపిస్తోంది. ప్రస్తుతం లండన్ పర్యటన కూడా ప్రతిష్టాత్మకంగా మారింది.ఏపీలో కూటమ అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతోంది. నాలుగో సారి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించారు. అది మొదలు ఆయన ఈ రాష్ట్రానికి ఏదో చేయాలన్న తలంపుతోనే ఉన్నారు. అందుకు తగ్గట్టుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు పలుమార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారు. దావోస్ లో పెట్టుబడుల సదస్సు మొదలు మొన్నటి సింగపూర్ పర్యటన వరకు ప్రతిదీ రాష్ట్రం కోసమే. అయితే లండన్ పర్యటనలో భాగంగా విశాఖపట్నం ఆహ్వానించాలని భావించారు. ఇంతలోనే ఆయన సతీమణి భువనేశ్వరికి ప్రతిష్టాత్మకంగా రెండు అవార్డులు లభించాయి. ఒకవైపు వ్యక్తిగత పర్యటన సాగిస్తూనే రాష్ట్రానికి పెట్టుబడుల అన్వేషణ కోసం చంద్రబాబు ప్రస్తుతం లండన్ లో బిజీగా ఉన్నారు.

విశాఖలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు పెట్టుబడుల సదస్సు జరగనుంది. దాదాపు పదిలక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొన్ని రకాల ఒప్పందాలు జరిగాయి. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. అమెరికా వెలుపల, ఆసియా ఖండంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దానితోపాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం వచ్చాయి. అయితే పది లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రచారం జరుగుతోంది. అయితే ఉద్యోగాల విషయంలో ఉత్తరాది రాష్ట్రాల వారు కూడా ఉంటారు. కానీ అన్నింటికీ మించి ఈ రాష్ట్రానికి పన్నుల రూపంలో ఆదాయం సమకూర్తుంది. ఆపై మౌలిక వసతుల కల్పనలో భాగంగా రియల్ ఎస్టేట్ కు ఎనలేని ప్రాధాన్యము లభిస్తుంది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఏ సమావేశం జరిగిన ఏపీ గురించి చర్చ జరుగుతోంది. తద్వారా ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తే రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి అదే అవసరం కూడా. చంద్రబాబు ఆశపడుతోంది అదే.

# 7 కోట్లు.. 55 మీటర్లు..
# 100మందిని ఒకేసారి ఆపగలిగే దృఢత్వం

విశాఖపట్టణం, నవంబర్ 5, భవిష్యత్తులో ఏ ఇజమూ ఉండదు.. కేవలం టూరిజం మాత్రమే ఉంటుంది " అని ఏపీ సీయం చంద్రబాబు పదే పదే చెబుతుంటారు. దాని తగ్గట్టే ఆంధ్రప్రదేశ్లో టూరిజం ప్రాజెక్టులు చాలానే పట్టాలు ఎక్కాయి. కొన్ని ప్రభుత్వమే చేపడుతుంటే మరికొన్ని పీపీపీ మోడల్ లో తయారవుతున్నాయి. అయితే మాటల్లో చెప్పినంత వేగంగా ఇవి రియాల్టీ లోకి రావడం లేదు. చాలా విషయాల్లో కమ్యూనికేషన్ గ్యాప్ బలంగానే ఉంది. అలాంటి వాటికి ఉదాహరణ వైజాగ్ లోని కైలాసగిరి గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్. నెలల క్రితమే తయారైన ఈ బ్రిడ్జ్ ఇప్పటికీ ఓపెన్ కాకపోవడం వైజాగ్ వాసుల్లో అసహనాన్ని రేకెత్తిస్తోందిభారతదేశంలోనే ఇంకెక్కడా లేని అతి పెద్ద కేంటి లివర్ గ్లాస్ బ్రిడ్జ్ విశాఖలో రెడీ అయిందనే వార్త ఒక్క వైజాగ్ వాసులకే కాక రెండు తెలుగు రాష్ట్రాల్లోని టూరిస్టులకు చాలా ఉత్సాహాన్ని ఇచ్చింది. కైలాసగిరి కొండ అంచు పై నుండి గ్లాస్ బ్రిడ్జిపై నడుస్తూ పర్వతం,లోయ, అడవి,సముద్రం ఇలా విభిన్నమైన ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే అవకాశం ఈ గ్లాస్ బ్రిడ్జ్ ఇస్తుందని అందరూ ఉప్పొంగి పోయారు. మొదట్లో ఆగస్టు 15 టైమ్ కి రెడీ అవుతుందని భావించినా పనులు ఆలస్యం వల్ల సెప్టెంబర్ లో ప్రారంభిస్తామన్నారు.వైజాగ్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఇంకెప్పుడు ? నిర్మాణం పూర్తయినా ఎదురుచూపులు ఎందుకు? సెప్టెంబర్ 25 కి బ్రిడ్జి ఓపెన్ అవుతుందని వార్తలు కూడా వచ్చాయి. తర్వాత అక్టోబర్ వచ్చింది, దసరా, దీపావళి కూడా వెళ్లిపోయాయి. నవంబర్ నెల కూడా వచ్చేసింది. అయినప్పటికీ ఈ స్కైవాక్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఎప్పుడు అనేది తెలియక వైజాగ్ వాసులు అయోమయంలో పడ్డారు. టూరిజం పరంగా ఎంతో పొటెన్షియల్ ఉన్న వైజాగ్ లో ఈ గ్లాస్ బ్రిడ్జ్ పెద్ద అట్రాక్షన్ అవుతుందని అందరూ భావిస్తున్నారు. ఏడు కోట్లు ఖర్చుపెట్టి 55 మీటర్ల పొడవున ఈ గ్లాస్ బ్రిడ్జ్ ని నిర్మించారు. కేరళ లో ఇలాంటి బ్రిడ్జ్ ఇంకొకటి ఉంది కానీ దాని పొడవు 38 మీటర్లే. ఇదే ఏడాది మిజోరామ్ లో కూడా ఐజ్వాల్ స్కై వాక్ పేరుతో ఒక గ్లాస్ బ్రిడ్జ్ ఓపెన్ చేశారు కానీ దాని పొడవు 10 మీటర్లే. ఎలా చూసినా విశాఖపట్నం లోని స్కై వాక్ బ్రిడ్జ్ దేశం లోనే చాలా పెద్దది. 250ఎఎ వేగం తో వీచే గాలులను సైతం తట్టుకునేలా దీన్ని నిర్మించినట్టు చెబుతున్నారు. ఎఓఖీఆం ఈ నిర్మాణన్ని సూపర్ వైజ్ చేస్తుండగా కేరళకు చెందిన ఖీఏ అడ్వెంచర్స్ సంస్థ నిర్మాణం చేసింది. ఇది ఒకేసారి 100 మంది బరువును తట్టుకుంటుంది అని నిర్వాహకులు చెబుతున్నారు.ఎఓఖీఆం చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఈ స్కై వాక్ బ్రిడ్జ్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. చాలాసార్లు వెళ్లి నిర్మాణాన్ని పర్యవేక్షించి వచ్చారు. ఆయన ఈ స్కైవాక్ బ్రిడ్జిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఓపెన్ చేయించాలని ప్రయత్నిస్తున్నారని సమాచారం. బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత లోకేష్ రెండుసార్లు వైజాగ్ వెళ్లి వచ్చారు. అయినప్పటికీ స్కై వాక్ బ్రిడ్జ్ ఓపెన్ కాలేదు. లోకేష్ టైం దొరక్కే గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ లేట్ అవుతుందని వీఎంఆర్డిఏ వర్గాలు చెబుతున్నాయి వైజాగ్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఇంకెప్పుడు ? నిర్మాణం పూర్తయినా ఎదురుచూపులు ఎందుకు? ఈ నెలలో ( నవంబర్ 14-15 తేదీల్లో ) వైజాగ్ లో రెండు రోజులపాటు అంతర్జాతీయ సదస్సు జరగబోతుంది. పెట్టుబడులను ఆకర్షించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా దీన్ని నిర్వహిస్తోంది. దేశ విదేశాల్లోని పారిశ్రామిక వ్యాపార అతిథులను ఆహ్వానించడం కోసం సీఎం చంద్రబాబు లోకేష్ విదేశీ పర్యటనలు సైతం చేసి వచ్చారు. వైజాగ్ లోని టూరిజం అట్రాక్షన్లు అన్నింటికీ క్రొత్త అందాలు దిద్దుతున్నారు. మరి ఆ సందర్భంగానన్నా వైజాగ్ స్కై వాక్ బ్రిడ్జ్ ని అందుబాటులోకి తీసుకొస్తారో లేదో చూడాలని సగటు విశాఖ వాసి కోరుతున్నాడు.

# పాపం... శ్యామలేనా.. మిగిలింది

విజయవాడ, నవంబర్ 5, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు పార్టీకి దూరమయ్యారు. 2024 ఎన్నికల్లో ఓటమి ఎదురైన తరువాత సినీ నటుడు అలీ తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని తేల్చేశారు. ఎన్నికలకు ముందే వైసిపి తో తనకు సంబంధం లేదన్నట్టు స్వచ్ఛందంగా తప్పుకున్నారు మంచు మోహన్ బాబు. అయితే నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళి మాత్రం కాస్త యాక్టివ్గానే ఉండేవారు. వైసీపీలో క్రియాశీలకంగా పని చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ వైసీపీ హయాంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కు సంబంధించి కేసు మెడకు చుట్టుకుంది. చాలా రోజులు పాటు పోసాని జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ ప్రభావం ఆయన ఆరోగ్యం పై కూడా చూపింది. దీంతో వైసీపీలో క్రియాశీలకంగా ఉండడాన్ని తగ్గించేశారు పోసాని. అయితే ఇప్పుడు సినీ పరిశ్రమ నుంచి ఉన్నది కేవలం మాజీ మంత్రి రోజా మాత్రమే. అయితే తాజాగా ఆమెకు సినీ యాంకర్ శ్యామల తోడైంది. ప్రస్తుతం ఆమె సైతం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.మొన్న ఆ మధ్యన కర్నూలు బస్సు ఘటన జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి దిగింది. హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఓ ద్విచక్ర వాహనదారుడు ఇందుకు కారణం అని తేలింది. అయితే సదరు యువకుడు బెల్ట్ షాపులో నకిలీ మద్యం తాగడం వల్లే ఆ ఘటనకు కారణమయ్యాడని యాంకర్ శ్యామల ఆరోపించారు. అయితే సదరు యువకుడు మద్యం దుకాణంలో మద్యాన్ని కొనుగోలు చేసిన సీసీ ఫుటేజీ బయటకు వచ్చింది. కేవలం ప్రభుత్వం పై విమర్శలు చేసేందుకే శ్యామల ఆతరహా ఆరోపణలు చేసినట్టు తేలింది. దీంతో కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్ననే పోలీస్ స్టేషన్కు వెళ్లారు శ్యామల. వెంట కర్నూలు వైసీపీ నేతలు ఉన్నారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఆ పార్టీకి క్రమేపి దూరమయ్యారు. కమెడియన్ అలీ లాంటి వ్యక్తులు సినీ పరిశ్రమలో ఇబ్బంది పడినట్టు వార్తలు వచ్చాయి. కానీ ఆయన కంటూ ప్రత్యేక గుర్తింపు సినీ పరిశ్రమలో ఉండడంతో నిలదొక్కుకున్నారు. మోహన్ బాబు సైతం ఏ పార్టీతో కలవకుండా తన పని తాను చేసుకుంటున్నారు. పోసాని కృష్ణ మురళి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధపడ్డారు. కానీ యాంకర్ శ్యామల మాత్రం తిరిగి బుల్లితెరపై కనిపించడమే మానేశారు. అయితే ఆమె రాజకీయాలు చేసిన తర్వాత వృత్తిపరంగా పెద్దగా అవకాశాలు లేకుండా పోయాయి. అందుకే నెలకు 3 లక్షల రూపాయల వేతనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మారిపోయారు అన్న వార్తలు వచ్చాయి. కానీ బుల్లితెరపై యాంకరింగ్ అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

సేఫ్ జోన్ లో సీనియర్లు...

ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో దూసుకుపోతోంది. అమరావతి రాజధాని నిర్మాణం చేపడుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మరోవైపు విశాఖకు భారీ ఐటి సంస్థలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం పరిశ్రమలను ఏర్పాటు చేస్తోంది. అయితే ఏ చిన్న లోపం వెలుగు చూసినా దానిని హైలెట్ చేస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రజా పోరాటాలకు దూరంగా.. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారానికి దగ్గరగా ఉంటుంది ఆ పార్టీ. అయితే ఇప్పుడు అంతా సోషల్ మీడియా యుగం. ప్రజలకు ఇట్టే నిజాలు తెలిసిపోతున్నాయి. ఇటువంటి సమయంలో స్ట్రాటజీలు మార్చాలి. కానీ వైసీపీ పాత చింతకాయ వాసన మాదిరిగా.. అదే ధోరణితో ముందుకు సాగుతోంది. అయితే ఇప్పుడు అరెస్టులు అంటూ గగ్గోలు పెడుతోంది. ఒకసారి అరెస్టుల తీరు చూస్తుంటే ఇట్టే అర్థం అవుతుంది. ధర్మాన ప్రసాదరావు జోలికి వెళ్లారా? బొత్స సత్యనారాయణ పై కేసులు నమోదు చేశారా? ఒకసారి కేసుల నమోదు.. అరెస్టులు జరుగుతున్న నేతల ట్రాక్ రికార్డును చూస్తే ఇట్టే అర్థమయిపోతుంది.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. కల్తీ మద్యం కేసులో ఆయనను అరెస్టు చేశారు. వాస్తవానికి జోగి రమేష్ పై నమోదు చేసేందుకు చాలా కేసులు ఉన్నాయి. అరెస్టు చేసేందుకు అవసరమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రం తో పాటు నవ్యాంధ్రప్రదేశ్లో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు చంద్రబాబు. సీనియర్ మోస్ట్ లీడర్ కూడా.ఇంటిపై దాడికి ప్రయత్నించారు జోగి రమేష్. అప్పట్లో అది సంచలనమే. టిడిపి శ్రేణులు రక్తం మరిగింది. అధికార మదంతో నాడు జోగి రమేష్ ఆ ప్రయత్నం చేశారు. దానికి ఏం చేయాలి? అధికారంలోకి వచ్చిన వెంటనే జోగి రమేష్ ను అరెస్టు చేయాలి. ఆ ఛాన్స్ వచ్చింది కూడా.. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. అయితే ప్రభుత్వం ఇదే ఉదాసీనతతో ఉంటుందని భావించిన జోగి రమేష్.. కల్తీ మద్యంతో చెడ్డ పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. అలా ప్రయత్నం చేసే క్రమంలో ప్రధాన నిందితుడే తమను జోగి రమేష్ ప్రోత్సహించాడని బయట పెట్టేశారు. అంటే ఇప్పుడు అరెస్టు జరిగింది కొత్త కేసులో మాత్రమే. పాత కేసులను తిరగ దోడలేదు. కేవలం కొత్త కేసులో మాత్రమే జోగి రమేష్ ను అరెస్టు చేశారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో కూడా అలానే జరిగింది. ఆయన దూకుడు తనం తెలియంది కాదు. పద్ధతి లేకుండా మాట్లాడేవారు. చంద్రబాబు వయసు లెక్క చేయకుండా నూటికి ఎంత వస్తే అంత మాట అనేవారు. సాక్షాత్ అసెంబ్లీలోనే చంద్రబాబు సతీమణి గురించి నీచంగా మాట్లాడారు. అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే వల్లభనేని వంశీ మోహన్ జోలికి పోలేదు ప్రభుత్వం. కానీ తన పాత తప్పులు ఎక్కడ బయట పడతాయో.. అని కొత్త తప్పులు చేశారు వల్లభనేని వంశీ మోహన్. ఏకంగా టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తిని బెదిరించారు. ఏరి కోరి కష్టాలను తెచ్చుకున్నారు. అలా ప్రభుత్వాన్ని కెలికి ఇబ్బందులు తెచ్చుకున్నారు. అంటే ప్రభుత్వం వారి జోలికి వెళ్లలేదు. ప్రభుత్వం జోలికి వారు వచ్చారన్నమాట.వైసీపీ హయాంలో సీనియర్ మంత్రులుగా ఉన్న చాలామంది ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నారు. ఎందుకంటే వారు రాజకీయాల్లో తమ కోసం తాము పని చేశారు. కానీ దూకుడు కలిగిన నేతల మనస్తత్వాన్ని గ్రహించారు జగన్. తన రాజకీయం కోసం వారిని పావులుగా వాడుకున్నారు. అయితే ఇప్పుడు వారే మూల్యం చెల్లించుకుంటున్నారు. తమపై వస్తున్న కొత్త కేసులతోనే తాము లోపల కు వెళ్లడం ఖాయమన్న వారు సైలెంట్ అవుతున్నారు. ఈ విషయంలో కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు చాలా జాగ్రత్త పడ్డారు. అవసరమైన మాటలను మాత్రమే ఆడుతున్నారు. చర్యలకు దిగడం లేదు కూడా..

# జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు రెడీ

విజయనగరం, నవంబర్ 5, ఆంధ్రప్రదేశ్లో కొత్త విమానాశ్రయాల దిశగా అడుగులు పడుతున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం అయ్యాయి. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు భోగాపురం ఎయిర్పోర్ట్ పనులను పరిశీలించి, ఉత్తరాంధ్రకు ఇది కీలక కేంద్రంగా మారుతుందని తెలిపారు. 2026 జూన్ నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.ఆంధ్రప్రదేశ్లో కొత్త ఎయిర్పోర్టుల దిశగా అడుగులుపడుతున్నాయి.. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం చేశారు. ఈ మేరకు ఎయిర్పోర్ట్ పనుల్ని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు పరిశీలించారు, పనుల పురోగతిపై ఆరా తీశారు. భోగాపురం గ్రీన్ఫీల్డ్ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు ఒక ముఖ్యమైన కేంద్రంగా మారుతుందన్నారు రామ్మోహన్ నాయుడు. ఈ విమానాశ్రయం పూర్తయితే, ఈ ప్రాంతంలో జరిగే ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా ఇది ఒక ప్రధాన కేంద్రంగా ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని ఒక పెద్ద సవాలుగా స్వీకరించారన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా, అనుకున్న సమయానికి విమానాశ్రయాన్ని పూర్తి చేయడానికి అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. 2026 జూన్ నెలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచిస్తున్నారన్నారు.ఈ ఏడాది డిసెంబరు చివరి వారంలో లేదా వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో విమానాశ్రయంలో విమానం ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందన్నారు రామ్మోహన్నాయుడు. విమానాశ్రయం చుట్టూ ఐదు స్టార్ హోటళ్లు కూడా వస్తున్నాయని, దీనివల్ల స్థానికులకు వారి ప్రతిభకు తగిన ఉద్యోగాలు లభిస్తాయన్నారు. తద్వారా, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే వారి సంఖ్య తగ్గుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయం పనులు నాణ్యతతో జరుగుతున్నాయని, విశాఖపట్నం కంటే ఇక్కడ ఎక్కువ విమానాలు నడిచేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని ఎయిర్లైన్స్తో మాట్లాడామన్నారు. నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్ సదుపాయాలు కల్పిస్తామని, గ్లోబల్ స్టాండర్డ్స్తో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నామన్నారు. భోగాపురం విమానాశ్రయంలో టాక్సీవే, రన్వేల నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణం 91.7 శాతం పూర్తి అయిందన్నారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది అన్నారు.భోగాపురం విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్నామని, ఈ నెలలో విశాఖలో నిర్వహించబోయే పారిశ్రామిక సదస్సులో ఏవియేషన్ రంగానికి సంబంధించిన పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. గతంలో కేంద్రమంత్రి అశోక్గజపతిరాజు పునాది వేసిన ఈ విమానాశ్రయం చివరి దశకు రావడం చాలా సంతోషంగా ఉందని.. భోగాపురం విమానాశ్రయం ఈ ప్రాంత రూపురేఖలను మార్చివేసి, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని అన్నారు. ఆ తర్వాత, విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన జీఎంఆర్, ఎల్అండ్టీ అధికారులతో ఒక సమీక్ష సమావేశం జరిగింది. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి విమానాశ్రయానికి త్వరగా చేరుకోవడానికి అవసరమైన కొత్త రోడ్ల నిర్మాణం, ట్రంపెట్ బ్రిడ్జి వంటి వాటిపై అధికారులతో చర్చించారు. ఈ కొత్త రోడ్లు, బ్రిడ్జిలు ప్రయాణ సమయాన్ని తగ్గించి, ప్రజలకు సౌకర్యంగా ఉంటాయని భావిస్తున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించాను. ప్రధాన టెర్మినల్ భవనం, అరైవల్-డిపార్చర్ జోన్లు, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్ తదితర కీలక సౌకర్యాలను పరిశీలించి, ఉత్తరాంధ్ర ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబించేలా డిజైన్లో మార్పులపై సూచనలు ఇచ్చాను.

ఉఓఖీ మరియు ఒఉ సంస్థలతో సమీక్షా సమావేశం నిర్వహించి, మిగిలిన పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ప్రతి అంశంలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటించాలని ఆదేశించాను.ప్రాజెక్టు ఇప్పటివరకు 91.7% పూర్తయినందుకు సంతోషంగా ఉంది. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థికాభివృద్ధికి, వాణిజ్యానికి, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మారనుంది. గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 2026 జూన్ నాటికి పూర్తి చేసి దేశానికి అంకితం చేయడానికి కట్టుబడి ఉన్నాము' అంటూ కేంద్రమం?తరి రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు.

# జనంలోకి జగన్



విజయవాడ, నవంబర్ 5, సాధారణంగా జగన్ పర్యటన అంటేనే చాలా రకాల సీన్లు క్రియేట్ అవుతాయి. మొన్న ఆ మధ్యన ఆయన విజయవాడ జైలులో ఉన్న వల్లభనేని వంశీ మోహన్ ను పరామర్శించారు. ఆ సమయంలో జగన్ మామయ్య.. అంటూ ఓ చిన్నారి గుక్క తిప్పుకోకుండా ఏడుస్తూ ఉంటుంది. చివరకు జగన్ ఎత్తుకొని ముద్దు పెట్టేసరికి సైలెంట్ అవుతుంది. అయితే తరువాత ఆ చిన్నారి గురించి అసలు నిజం తెలిసేసరికి అవాక్కు కావడం జనం వంతు అవుతుంది. అదంతా ఐప్యాక్ ఏర్పాట్లు అని తెలిసిపోయింది. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి రేపటి పర్యటనపై అందరి అంచనాలు ఉన్నాయి.చంటి సినిమాలో మీనా పాత్ర గురించి తెలుసు కదా? ఆమె ఇంటి నుంచి బయటకు వెళితే ఊర్లో ఉన్న పురుషులు కిందకు తలదించుకోవాల్సిందే. ఆ స్థాయిలో జగన్మోహన్ రెడ్డి పర్యటన ఉంటుందని చెప్పలేం కానీ.. జగన్ జనాల్లోకి వస్తే ఐప్యాక్ టీం రంగంలోకి దిగాల్సిందే. ఐప్యాక్ మనుషులు రంగంలోకి దిగుతారు. ఎవరి పాత్రల్లో వారు లీనం అవుతారు. అయితే 2014 నుంచి 2019 వరకు ఐప్యాక్ నటనలు వర్కౌట్ అయ్యాయి. 2019 నుంచి 2024 మధ్య అంతా బాగున్నట్టే కనిపించాయి. కానీ 2024 నుంచి వారు చేసిన ప్రతి ప్రయత్నం వికటిస్తూనే ఉంది. అయితే జగన్ హాజరైన ప్రతి చోటా ఐపాక్ టీం అదే జనాలతో మమేకం అయిపోతుంది.అయితే ఒక్క జగన్మోహన్ రెడ్డి తోనే కాదు. గతంలో లోకేష్ తో కూడా ఈ ఐపాక్ టీం పనిచేసింది. ఆయన గురించి విస్తృతంగా ప్రచారం చేసింది. అయితే అది సానుకూలంగా కాదు. వ్యతిరేకంగానే ప్రచారం చేసింది. లోకేష్ పాదయాత్ర చేసిన సమయంలో వేలాదిమంది ఐప్యాక్ ప్రతినిధులు వ్యతిరేక ప్రచారానికి దిగారు. కానీ అది వర్క్ అవుట్ కాలేదు. అదే సమయంలో జగన్ సిద్ధం సభలను సైతం జాకీలతో పెట్టి లేపే ప్రయత్నం చేశారు. అది కూడా ప్రజల్లోకి వెళ్లలేదు. అధికారంలో ఉన్నప్పుడు అలా ఉంటే.. ఓటమి ఎదురయ్యేసరికి జగన్ చేసే ప్రతి ప్రయత్నం వికటిస్తూ వస్తోంది. ఐప్యాక్ చర్యలు ఇట్టే తెలిసిపోతున్నాయి. అయితే ఈరోజు తుఫాన్ బాధితుల పరామర్శకు వస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. కృష్ణాజిల్లాలో తుఫాన్ బాధితులను పరామర్శించనున్నారు. దీంతో ఐపాక్ పెర్ఫార్మెన్స్ ఎలా ఉంటుందోనన్న టాక్ నడుస్తోంది. చూడాలి వారి ప్రయత్నాలు ఎలా ఉంటాయో..?

# ఫోటో షూట్లు చేయడానికే జగన్ పర్యటన దేవినేని

విజయవాడ రైతు పరామర్శ పేరుతో జగన్ రెడ్డి డీజేలు పెట్టి పార్టీ జెండాలతో ఊరేగటానికే వచ్చాడు. రైతు కష్టంలో ఉన్నప్పుడు నేషనల్ హైవేపై టెంట్లు వేసుకుని రెడ్ కార్పెట్ మీద ఫొటోషూట్లు చేశాడని టీడీపీ నేత దేవినేని ఉమా విమర్శించారు. మొంథా తుఫాను సమయంలో రైతుల కష్టసమయంలో చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ గారు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. జగన్ మాత్రం ప్యాలెస్లో పడుకున్నాడు. పంటల భీమా కూడా ఇవ్వలేదని జగన్ నిర్వాకాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో ఎండగట్టారు. జగన్ హయాంలో 60 లక్షల ఎకరాల్లో వేల కోట్ల పంట నష్టం, కానీ పరిహారం లేదు ? అబద్ధాలే ఎక్కుని అన్నారు.

ప్రతిపక్షంలో చంద్రబాబు గారు నేలపై కూర్చుని నీ మెడలు వంచి రైతుల కోసం 590 కోట్ల బీమా ప్రీమియం చెల్లించేలా చేశారు. కేంద్రం ఇచ్చిన ?3,600 కోట్లు కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేని నిర్వాహకం జగన్ది. 2024?25లో కూటమి ప్రభుత్వం 7.65 లక్షల మంది రైతుల వద్ద నుంచి ?12,857 కోట్లకు దాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో ఖాతాల్లో జమ చేసింది. 'అన్నదాత సుఖీభవ' కింద ?3,174 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. త్వరలో రెండో విడత నిధులు రానున్నాయి. ఉల్లి, పొగాకు, కోకో, మామిడి, టమాట రైతులను కష్టకాలంలో ఆదుకున్న ఘనత చంద్రబాబుది. జగన్ పాలనలో పోర్టల్లో కూడా తప్పుడు కోతలు, తప్పుడు డేటా. నేడు వచ్చి రైతు పరామర్శ పేరుతో కబుర్లు చెబుతున్నాడు. ఐదేళ్ల వైసీపీ హయాంలో 9 విపత్తులు, ?20 వేల కోట్ల నష్టం. కానీ రైతుల వద్దకు వెళ్లలేదు, అబద్ధాలతో కాలం గడిపాడు.

జగన్ రైతులకు బకాయిగా పెట్టిన ?1,700 కోట్ల ధాన్యం డబ్బు కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. ధాన్యం డబ్బుల్లో కక్కుర్తి పడి గడ్డం గ్యాంగ్తో ప్యాలెస్కు జగన్ తరలించాడు . అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ?6,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసిందని అన్నారు.

# కృష్ణానదిపై ప్రతిష్ఠాత్మక హైలెవల్ వంతెన

మహబూబ్ నగర్ నవంబర్ 5, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల మండలం కొత్తపల్లి నుంచి ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామాన్ని కలుపుతూ కృష్ణానదిపై ఒక ప్రతిష్ఠాత్మక హైలెవల్ వంతెన నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ప్రాంతం విషయంలో స్పష్టత రావడంతో రోడ్లు, భవనాల శాఖ ఈ వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. ఈ వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల దాఖలుకు నేడు ఆఖరి తేదీగా గడువు విధించినట్లు రోడ్లు, భవనాల శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎల్-1గా నిలిచిన గుత్తేదారులతో ఒప్పందాలు పూర్తి చేసి.. వచ్చే వేసవి కాలంలో వంతెన నిర్మాణ పనులను అధికారికంగా మొదలు పెట్టే అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు.ప్రస్తుతం ఉన్న జూరాల డ్యాం వంతెనపై భారీ వాహనాల రాకపోకలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. డ్యాం వంతెనపై 10 టన్నులకు మించి వాహనాల రాకపోకలు నిషేధించినప్పటికీ.. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా సుమారు 45 టన్నుల బరువున్న వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తున్నాయి. దీని కారణంగా వంతెన బేరింగ్ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్తు అవసరాలను, డ్యాం భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నాలుగు వరుసల అదనపు వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.తొలిదశలో రూ. 84.26 కోట్ల విలువైన పనులకు రోడ్లు, భవనాల శాఖ ద్వారా టెండర్లు పిలిచారు. ఈ వంతెన నిర్మాణంతో పాటుగా.. ఆత్మకూరు వైపు, గద్వాల మండలం కొత్తపల్లి వైపు రెండువైపులా కలిపి 10.50 కి.మీ. మేర నూతన రహదారి నిర్మాణం కూడా చేపట్టనున్నారు. దీనికి సంబంధించిన టెండర్లు రెండో దశలో పిలిచే అవకాశం ఉంది. వంతెన నిర్మాణ ప్రాంతంపై తొలుత కొంత సందిగ్ధత నెలకొంది. రేవులపల్లి వద్దనే వంతెన నిర్మించాలని అక్కడి గ్రామాల ప్రజలు కోరగా.. కొత్తపల్లి గ్రామం వద్ద నిర్మించాలని గద్వాల పట్టణంతో పాటు పలు గ్రామాల ప్రజలు పట్టుబట్టారు.భవిష్యత్తు అవసరాలను, కొత్తకోట - గద్వాల - మంత్రాలయం జాతీయ రహదారి ప్రతిపాదనలను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం కొత్తపల్లి వైపు మొగ్గు చూపింది. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న ఈ జాతీయ రహదారి మంజూరైతే.. అది జూరాల వద్ద కృష్ణానది మీద వంతెన నిర్మాణంతో గద్వాలకు అనుసంధానం కానుంది. ఈ ప్రతిపాదన కూడా కొత్తపల్లి వద్ద వంతెన నిర్మాణానికి బలం చేకూర్చింది. కొత్తపల్లి-జూరాల గ్రామాల మధ్య కృష్ణానదిపై మె?త్తం 1.50 కి.మీ పొడవుతో దీనిని నిర్మించనున్నారు. నూతన రహదారి, బ్రిడ్జి కలిపి మె?త్తం అంచనా వ్యయం రూ. 121.92 కోట్లు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల మధ్య రవాణా మరింత సులభతరం కావడమే కాక, జూరాల డ్యాం వంతెనపై ఉన్న భారం కూడా గణనీయంగా తగ్గుతుంది.

# రేషన్ బియ్యం కొట్టేసేందుకు కొత్త మర్గాలు..

మహబూబ్ నగర్ నవంబర్ 5, మహబూబ్‌నగర్ జిల్లాలో రేషన్ బియ్యం గోదాంల నుంచి హమాలీలు భారీ దోపిడీకి పాల్పడుతున్నారు. పేదలకు చేరాల్సిన సన్నబియ్యాన్ని సంచులకు కన్నాలు వేసి పక్కదారి పట్టిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించాలని ప్రజలు, డీలర్లు డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. పేదలు పస్తులుండొద్దనే ఉద్దేశ్యంతో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. అయితే.. కంచె చేను మేసిన చందంగా రేషన్ బియ్యం గోదాంలో హమాలీల భారీ దోపిడీకి పాల్పడుతున్నారు. పేదలకు సరఫరా చేయాల్సిన రేషన్ బియ్యం గోదాంల నుంచే పక్కదారి పడుతోంది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టాక్ పాయింట్ నుంచి రేషన్ దుకాణాలకు సన్న బియ్యం తరలిస్తున్న క్రమంలో.. హమాలీలే సంచులకు కన్నాలు వేసి బియ్యాన్ని కొల్లగొడుతున్న తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.జిల్లాలో మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్లలో మొత్తం మూడు స్టాక్ పాయింట్లు ఉన్నాయి. వీటి ద్వారా కార్పొరేషన్, మూడు పురపాలక సంఘాలు, 17 మండలాల పరిధిలోని 506 రేషన్ దుకాణాలకు 5,902 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతినెలా సరఫరా అవుతుంది. ఈ కోటాను 2,71,760 మంది లబ్ధిదారులకు డీలర్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అక్టోబరు కోటా బియ్యాన్ని లారీల్లోకి లోడ్ చేస్తుండగా.. కొందరు హమాలీలు గుట్టుచప్పుడు కాకుండా బియ్యం సంచులకు కత్తితో కన్నాలు వేస్తున్నారు. ఆ తర్వాత ఆ బియ్యాన్ని వేరే చిన్న సంచుల్లోకి మార్చి తరలిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియోలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కొంతకాలంగా తమకు స్టాక్ పాయింట్ల నుంచి వచ్చే ప్రతి సంచిలోనూ 5 నుంచి 8 కిలోల వరకు తరుగు వస్తోందని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుగుకు తామే బాధ్యత వహించాల్సి వస్తోందని వాపోతున్నారు. తాజాగా డీలర్ల నష్టానికి, పేదల కోటా తగ్గడానికి కారణం ఈ హమాలీలేనని స్పష్టమైంది. ప్రభుత్వం రేషన్ డీలర్లకు క్వింటాలుకు రూ.1.50 చొప్పున కమీషన్ చెల్లిస్తుంది. కానీ బియ్యం లబ్ధిదారులకు చేరకముందే సరఫరా వ్యవస్థలో ఉన్నవారే ఇలా దోపిడీకి పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. దళారుల సహకారంతో ఈ తరుగు బియ్యాన్ని పక్కకు మళ్లించి, బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఈ దోపిడీ వీడియో వైరల్ అయినప్పటికీ.. ఇప్పటివరకు జిల్లా పౌర సరఫరాలశాఖ గానీ, ఉన్నతాధికారులు గానీ అధికారికంగా స్పందించిన దాఖలాలు లేవు. వెంటనే ఈ వీడియోపై విచారణకు ఆదేశించి, దోపిడీకి పాల్పడిన హమాలీలు, దీని వెనుక ఉన్న పెద్ద వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, డీలర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# అజార్ హోంశాఖ కోసం పట్టు పట్టారా...?

హైదరాబాద్, నవంబర్ 5,తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేసి నాలుగు రోజులు అవుతోంది.మంగళవారం అజారుద్దీన్ కు మైనార్టీ శాఖతో పాటు, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించడం జరిగింది. అయితే ఈ నాలుగు రోజుల్లో ఏం జరిగింది. శాఖ కేటాయంపులో జాప్యానికి కారణాలేంటి. క్రికెట్ టీంలో అజారుద్దీన్‌కు టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ (బ్యాట్స్‌మెన్) గా గుర్తింపు ఉంది. ఇప్పుడు రేవంత్ సర్కార్‌లో కూడా కీలక శాఖనే తనకు ఇవ్వాలని మాజీ క్రీడాకారుడు అజారుద్దీన్ పట్టుబడుతున్నట్లు సమాచారం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా హోం శాఖను మైనార్టీ వ్యక్తి అయిన మహమూద్ అలీకి మాజీ సీఎం కేసీఆర్ కట్టబెట్టారు.

అదే తరహాలో కీలక హోం శాఖ తనకు ఇవ్వాలని అజారుద్దీన్ పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చినట్లు సంకేతాలు పంపినట్లు అవుతుందన్నది అజార్ వాదన.అయితే, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు, క్రీడా శాఖను ఇవ్వాలని, అవసరం అయితే మరో శాఖను ఇచ్చేందుకు సిద్ధమని అజార్‌కు ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం సామాజిక సమీకరణాల వల్ల కీలకమైన హోం శాఖను కేటాయించడం కుదరదని తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది. అయితే, తనకు హోం శాఖనే ఇవ్వాలని అజారుద్దీన్ పట్టుబట్టారని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. హోం శాఖ ఇవ్వడం కష్టమని, అందుకు చాలా సమీకరణాలు అడ్డు వస్తున్నాయని ఏఐసీసీ ముఖ్య నేతల ద్వారా కూడా అజార్‌కు రేవంత్ రెడ్డి నచ్చచెప్పించినట్లు సీనియర్ నేతలు చెబుతున్నారు. ఈ కారణంగానే అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించారుగత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ స్థానం నుండి పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం పట్ల పార్టీలోని సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల నేపథ్యం (నేపథ్యంలో) లో ఈ నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని నచ్చచెబుతున్నా, తమ సేవలకు గుర్తింపు ఇవ్వరా అని సదరు సీనియర్లు రేవంత్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. అయితే, ఇలాంటి పరిస్థితుల్లో హోం శాఖ వంటి కీలక శాఖను అజార్‌కు కట్టబెడితే అగ్నికి ఆజ్యం పోసినట్లు అవుతుందేమో అన్న ఆలోచనలో సీఎం రేవంత్ ఉన్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం మంత్రి వాకిటి శ్రీహరి నిర్వహిస్తున్న క్రీడా శాఖను, మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నిర్వహిస్తోన్న మైనార్టీ సంక్షేమ శాఖను వారి నుండి తీసి అజారుద్దీన్‌కు ఇవ్వాలని, వారిద్దరికీ ఇతర శాఖలను కేటాయించాల్సిన అవసరం ఉందని పార్టీ ముఖ్యులు చెబుతున్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్ వద్ద హోం శాఖ, విద్యా, మున్సిపల్, వాణిజ్య పన్నులు వంటి కీలక శాఖలు ఉన్నాయి. మంత్రుల మధ్య శాఖల మార్పు వంటి అంతర్గత సమీకరణాల దృష్ట్యా అజార్‌కు తాను కోరిన హోం శాఖ బదులు మైనార్టీ శాఖతో పాటు తన వద్దే ఉన్న పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను సీఎం కట్టబెట్టినట్లు తెలుస్తోంది.జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ కట్టబెట్టింది. మైనార్టీ ఓటర్లను ప్రభావితం చేయడం ద్వారా ఉపఎన్నికల్లో తమకు లబ్ధి కలుగుతుందన్నది హస్తం నేతల వ్యూహం. అయితే, అజారుద్దీన్‌కు కేటాయించే శాఖల ద్వారా మైనార్టీ ఓట్లను కొల్లగొట్టాలన్న ఆలోచనలో ఆ పార్టీ ఉంది.

అయితే, అజారుద్దీన్ హోం శాఖ కోసం పట్టుబట్టడం, ఇందుకు విముఖంగా రేవంత్ రెడ్డి ఉండటం వంటి కారణాల వల్ల శాఖ కేటాయింపులో కొంత జాప్యం జరుగుతోందని చెబుతున్నారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో అజార్‌కు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా గంపగుత్తగా మైనార్టీ ఓట్లు పొందడమే తమ లక్ష్యం అని, శాఖ కేటాయింపు వల్ల ఏదైనా బూమరాంగ్ (బూమ్ రాంగ్) అవుతే అది రివర్స్ స్వింగ్ అయి తామే క్లీన్ బౌల్డ్ కావాల్సి వస్తుందని హస్తం నేతలు విశ్లేషిస్తున్నారు. ఈ ఉపఎన్నిక వ్యూహంలో భాగంగానే మంత్రి అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖ తోపాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించినట్లు చెబుతున్నారు.హోం శాఖ కావాలని పట్టుబట్టడం, పార్టీలో సీనియర్ల అభిప్రాయాలు, సామాజిక సమీకరణాలు, ప్రస్తుత మంత్రుల శాఖల పునఃకేటాయింపు వంటి కారణాల వల్లనే అజారుద్దీన్‌కు హోం శాఖను కేటాయించలేని పరిస్థితి తలెత్తింది. మైనారిటీ వర్గానికి మంత్రి పదవి దక్కినప్పటికీ, నాలుగు రోజులైనా శాఖ కేటాయించలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేసే అవకాశం ఉన్నందున అజారుద్దీన్ కు మైనార్టీ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెశ్ శాఖలనును కేటాయించడం జరిగినట్లు తెలుస్తోంది. అయితే, సీఎం రేవంత్ రెడ్డి తాను కోరుకున్నట్లు మంత్రి అజారుద్దీన్‌కు హోం శాఖ కాకుండా ఇతర శాఖలను కేటాయించడం జరిగినట్లు అర్థం అవుతోంది.

# కళ్యాణలక్ష్మిలో అక్రమాలు

హైదరాబాద్, నవంబర్ 5, పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక సాయం అందించేందుకు గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం అమలులో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. నకిలీ సర్టిఫికెట్లతో కొందరు దళారులు పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. పెళ్లైన 15 ఏళ్ల తర్వాత కూడా చెక్కులు రావడం, ఒకే అమ్మాయికి రెండుసార్లు చెక్కులు రావడం వంటి ఘటనలు మహబూబ్‌నగర్‌లో కలకలం రేపుతున్నాయి. విషయం తెలుసుకున్న అధికారులు చెక్కులు వెనక్కి తీసుకున్నారు. ఆ వివరాలు..పేదింటి ఆడబిడ్డ వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుడదనే ఉద్దేశంతో గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చింది. 18 ఏళ్లు నిండిన పేదింటి ఆడబిడ్డ వివాహం సందర్భంగా ప్రభుత్వం అక్షరాల లక్షా పదహారు రూపాయల (రూ.1,00,116) సాయం అందిస్తుంది. ఇది పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుంది. వివాహం అయిన తర్వాత సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించి.. కళ్యాణ లక్ష్మి పథకానికి అప్లై చేసుకోవాలి. అయితే కొందరు దళారులు, కేటుగాళ్లు నకిలీ సర్టిఫికెట్లతో పథకాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ ఈ తరహా సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. పెళ్లైన 15 ఏళ్ల తర్వాత కళ్యాణి లక్ష్మి చెక్కు రావడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది.నకిలీ సర్టిఫికెట్లతో కళ్యాణ లక్ష్మి చెక్కులు పొందడానికి ప్రయత్నించిన దళారుల వ్యవహారం తెర మీదకు వచ్చింది. మూడు రోజుల క్రితం ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లా ఊట్కూరు మండలంలో కొందరికి కళ్యాణ లక్ష్మి చెక్కులు విడుదల చేసింది. అయితే వీటిలో మూడు చెక్కులు మిగిలిపోవడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. ఊట్కూరు గ్రామానికి చెందిన ఓ మహిళకు 15 సంవత్సరాల క్రితమే వివాహం అయ్యింది. కానీ దళారులు నకిలీ సర్టిఫికెట్లతో.. ఆ మహిళ పేరు మీద కళ్యాణ లక్ష్మికి దరఖాస్తు చేశారు. తాజాగా ఆమెకు చెక్కు మంజూరైంది. విషయం తెలిసిన సదరు మహిళ ఆశ్చర్యపోయింది. మరో మహిళకు కూడా ఇలానే కళ్యాణ లక్ష్మి చెక్కు వచ్చింది. ఆమె దాన్ని బ్యాంకులో జమ చేసింది. అయితే ఈ మోసం గురించి తెలుసుకున్న రెవెన్యూ అధికారులు.. ఆ ఖాతాను హోల్డ్‌లో పెట్టారు.ఊట్కూరు మండలంలోని మరో గ్రామంలో కూడా ఇదే తరహా మోసం వెలుగులోకి వచ్చింది. పెద్దజట్రం గ్రామానికి చెందిన ఎం లింగమ్మకు మూడు సంవత్సరాల క్రితం వివాహం అయ్యిది. మద్దెల్‌బీడు గ్రామానికి చెందిన యువకుడితో.. లింగమ్మ తల్లిదండ్రులైన సిద్రామప్ప, ఈరమ్మ దంపతులు ఆమె వివాహం జరిపించారు. వివాహం అయిన కొన్ని రోజులకే.. లింగమ్మకు కళ్యాణ లక్ష్మి చెక్కు వచ్చింది. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి లింగమ్మకు కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేశారు.తాజాగా కొందరు కేటుగాళ్లు.. నకిలీ పత్రాలతో 2024ఐఒ301286711 నంబరు మీద మళ్లీ కళ్యాణ లక్ష్మికి అప్లై చేశారు. దీంతో అక్టోబర్ 22న ఇచ్చిన కళ్యాణ లక్ష్మి జాబితాలో లింగమ్మ పేరు మళ్లీ వచ్చింది. అయితే ఆమె తల్లి పేరు స్థానంలో మరో మహిళ పేరుతో చెక్కు జారీ మంజూరు చేశారు.

చెక్కులో లింగమ్మ తల్లి పేరు స్థానంలో ఉన్న మహిళకు అసలు కుమార్తెలే లేరు. అలాంటి ఆమె పేరు మీద చెక్కు రావడం స్థానికంగా కలకలం రేపుతోంది.ఈ విషయం తెలుసుకున్న అధికారులు.. సిబ్బందిని గ్రామానికి పంపించి.. ఈ చెక్కుల గురించి విచారించారు. అనర్హులు ఉన్నారని తేలటంతో.. ఆ చెక్కులను తిరిగి అధికారుల వద్దకు పంపారు. తప్పుడు పత్రాలతో దరఖాస్తు చేసుకున్న దళారులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# టీచర్లకు అగ్నిపరీక్షలు

హైదరాబాద్, నవంబర్ 5, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లోని ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2025) గుది బండలా మారింది. 2011కి ముందు డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు సర్వీస్‌లో కొనసాగాలంటే టెట్ ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1వ తేదీన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. వీరంతా రెండేళ్లలోపు టెట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని గడువు ఇచ్చింది. అయితే ఐదేళ్లలోపు సర్వీసు ఉన్నవారికి మాత్రం టెట్ నుంచి మినహాయింపు ఇచ్చారు. వీనే పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ ఉత్తీర్ణులు కావాల్సిందేనని స్పష్టం చేసింది. ఇప్పుడు ఈ నిబంధనలు ఉపాధ్యాయులను కలవరపెడుతున్నాయి.రాష్ట్రంలోని ప్రస్తుతం విధుల్లో ఉన్న 1.8 లక్షల మంది టీచర్లు ఉన్నారు. వీరంతా రెండేళ్లలో టెట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. వీరిలో పీఈటీ, పీడీలకు టెట్ అవసరం లేదు. వీరిని మినహాయించే దాదాపు లక్షన్నర మంది టీచర్లు టెట్ పరీక్షలో అర్హత సాధించవల్సి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2010 ప్రకారం ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. 2010 తర్వాత ఉపాధ్యాయ పోస్టులలో చేరిన వారంతా టెట్ ఉత్తీర్ణత సాధించి చేరిన వారే కావడం విశేషం. 2010 కంటే ముందు కేవలం డీఎస్సీ పరీక్షను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇందులో ప్రతిభ కనబరచిన వారికి ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చారు. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో 2027 ఆగస్టు 31వ తేదీలోపు వీరంతా టెట్ ఉత్తీర్ణులు కావాల్సి ఉంది.సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఒకవేళ రెండేళ్లలో వీరంతా టెట్ ఉత్తీర్ణత సాధించలేకుంటే ఉద్యోగం వదులుకోవల్సి ఉంటుందని తీర్పు సందర్భంగా సుప్రీం స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లోని ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చట్టాన్ని పరిగణలోకి తీసుకొని ఇన్ సర్వీస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ టెట్ ఉత్తీర్ణత సాధించాలని చెప్పడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని ఎన్‌సీటీఈ మార్గదర్శకాలలో సవరణ చేసే విధంగా రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. టెట్ పరీక్ష ఉపాధ్యాయులకు గుడిబండగా మారిందని, పాతికేళ్లకు పైగా ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయులు ఇప్పుడు చదివి రాయాలంటే విద్యార్థుల భవిష్యత్ ఏమౌతుందో కనీసం పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇటు టెట్ పరీక్షకు చదవాలా? విద్యార్థులకు చదువు చెప్పాలా? అంటూ ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కూటమి సర్కార్ టెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి నవంబర్ 23వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది. దీంతో ఇన్ సర్వీస్ టీచర్లంతా టెట్ రాయాలా? వద్దా? అంటూ మల్లగుల్లాలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేసి మినహాయింపు ఇస్తుందేమోనని ఆశతో ఎదురు చూస్తున్నారు.

## పదేళ్ల బాలిక ఆత్మహత్య

రామచంద్రపురం పట్టణంలో భాష్యం స్కూల్లో 5వ తరగతి చదువుతున్న చిర్ర హాని రంజిత బాలిక (10) ఉరివేసుకొని చనిపోయిందని సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. సిర్ర రంజిత , ఇంటిలోనే చున్నీతో హ్యాంగింగ్ చేసుకుంది. మృతురాలు ఓ ప్రైవేట్ స్కూల్లో ఐదవ తరగతి స్ చదువుతుంది. తల్లి సునీత రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో నర్స్ గా పని చేస్తుంది. బాలిక మృతిపై కేసును అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని రామచంద్రపురం పోలీసులు వెల్లడించారు.

# ప్రచారంలో కేటీఆర్ కొత్త ఒరవడి

హైదరాబాద్, నవంబర్ 5, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ, రాజకీయ ప్రచార పద్ధతులు మారిపోతున్నాయి. సిట్టింగ్ స్థానం గెలిచి అధికార కాంగ్రెస్‌కు షాక్ ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన ప్రచారాన్ని సరికొత్త స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ సభలు, మేనిఫెస్టోలు దాటి ప్రత్యర్థుల ప్రసంగాలను ఆయుధంగా మార్చి ప్రజల్లో చర్చ రేపుతున్నారు. రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీలు, వ్యాఖ్యలు వీడియోస్, క్లిప్స్ రూపంలో ప్రదర్శించటం ద్వారా 'వారు చెప్పింది ? వారు చేసేది' అనే చూపిస్తున్నారు.ట్విట్టర్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలపై బీఆర్ఎస్ సైబర్ టీమ్ ఈ ప్రచారాన్ని వేగంగా విస్తరిస్తోంది. 'సాక్ష్యాలతో మాట్లాడుతున్నాం' అనే ట్యాగ్‌లైన్‌తో ప్రచారం సాగుతుండటంతో ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. కేటీఆర్ వ్యక్తిగతంగానూ ఈ వీడియోలను షేర్ చేయడం, అర్థవంతమైన వ్యాఖ్యలతో పోస్ట్ చేయడం ప్రచార ప్రభావాన్ని మరింత పెంచుతోంది. రేవంత్ రెడ్డి గతంలో చేసిన హామీలు అమలుకాలేదనే విమర్శను ఆధారంగా తీసుకుని బీఆర్ఎస్ ప్రచారం సాగిస్తోంది. రైతు రుణమాఫీ, ఉద్యోగ నోటిఫికేషన్లు, అభివృద్ధి ప్రాజెక్టులు వంటి అంశాలపై చేసిన వాగ్దానాలను మళ్లీ ప్రజల ముందుకు తెచ్చి 'మాట నిలబెట్టుకోని నాయకుడు' అనే ఇమేజ్‌ను బలపరుస్తుంది.తెలంగాణలో రాజకీయ ప్రచారం ఇప్పుడు కేవలం సభలు, రోడ్‌షోలకే పరిమితం కాకుండా డిజిటల్ ప్రదేశంలో నిర్ణయాత్మక స్థానాన్ని దక్కించుకుంది. ప్రసంగాల కట్స్, గ్రాఫిక్స్, డేటా ఆధారిత వీడియోలతో ప్రచారం జరగడం కొత్త ధోరణి. కేటీఆర్ ఈ మార్పును ముందుగానే గుర్తించి, ఆధునిక కమ్యూనికేషన్ పద్ధతులను సమర్థవంతంగా వినియోగిస్తున్నారు. ప్రజలు ఈ ప్రచారాన్ని ఆసక్తిగా గమనిస్తున్నారు. కొందరు దీన్ని స్పష్టమైన పాలన విశ్లేషణగా స్వాగతిస్తుండగా, మరికొందరు 'వ్యక్తిగత విమర్శలకు వేదికగా భావిస్తున్నారు. కానీ రాజకీయ పరంగా, ఇది ప్రచారాన్ని కొత్త వైపు మలుస్తోంది అనే విషయమాత్రం స్పష్టం.కేటీఆర్ తీసుకున్న ఈ వ్యూహం, తెలంగాణ ఎన్నికల్లో ప్రచారానికి కొత్త నిర్వచనం ఇచ్చింది. స్వీయ ఘనతకన్నా, ప్రత్యర్థుల మాటలతోనే దాడి చేసే డిజిటల్ యుగం రాజకీయ ఆయుధంగా మారింది. రాబోయే వారాల్లో ఈ ప్రచారం ఫలితాలు ఎన్నికల సమీకరణాలపై ఎంత ప్రభావం చూపుతాయో చూడాలి.

# భయపెడుతున్న రోడ్డు ప్రమాదాలు

హైదరాబాద్, నవంబర్ 5, వరుస రోడ్డు ప్రమాదాలు ప్రయాణికులను హడలెత్తిస్తున్నాయి. కొన్ని నెలల కిందట వరుస రైళ్ల ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఆ తరువాత విమాన ప్రమాదాల వంతు అయింది. తాజాగా ప్రైవేట్ ట్రావెల్స్, ఆర్టీసీ బస్సులు వరుస రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇటీవల కర్నూలు జిల్లాలో వి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 20 మంది వరకు చనిపోయారు. తెలంగాణలో రంగారెడ్డి జిల్లాలో టిప్పర్ లారీ ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఏపీలో, తెలంగాణలో పలు చోట్ల మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయిఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ - బెంగళూరు జాతీయ రహదారిపై జబ్బార్ ట్రావెల్స్‌కు చెందిన ఓ బస్సు, ఐచర్ వాహనాన్ని ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. అనంతపురం జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, చెన్నేకొత్తపల్లి మండలం, దామాజిపల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టారుకరీంనగర్ జిల్లాలో ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ ఢీకున్నాయి. తిమ్మాపూర్ మండలం రేణుకుంట బ్రిడ్జి వద్ద మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. 15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఏలూరు జిల్లాలో సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. లింగపాలెం మండలం జూబ్లీనగర్ దగ్గర భారతి ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. లింగపాలెం శివారు జూబ్లీ నగర్ టర్నింగ్లో భారతి ట్రావెల్ బస్సు కంట్రోల్ కోల్పోవడంతో ఒక్కసారిగా బోల్తాపడినట్లు తెలుస్తోంది.

ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో పది మందివరకు గాయపడ్డారు. ఆ సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులున్నారు. ధర్మాజీగూడెం ఎస్ఐ వెంకన్న ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బోల్తా పడిన బస్సును క్రేన్ సహాయంతో పక్కకు జరిపి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

నల్గొండ జిల్లాలో అద్దంకి, నార్కట్ పల్లి హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక వైపు నుంచి ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న నలుగురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 45 మంది వరకు ఉన్నారని సమాచారం.

## ఆ రోడ్డే డేంజర్...

## ఆరేళ్లలో 200 మంది పైగా మృతి

హైదరాబాద్, నవంబర్ 5, తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 మంది దాకా చనిపోయారు. వాస్తవానికి ఈ రోడ్డు మీద జరిగిన ప్రమాదం కొత్తదేమి కాదు. ఎందుకంటే ఈ రోడ్డు అత్యంత డేంజర్. ఆ జిల్లాలోనే కాదు.. ఏకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారిగా ఇది పేరుపొందింది. ఈ రోడ్డు మీద జరిగిన ప్రమాదాలలో 200 మంది దుర్మరణం చెందారు. 600 మంది తీవ్రంగా గాయపడ్డారు. వాస్తవానికి ఈ రోడ్డు ఇలా ఎందుకు మారిందంటే..జాతీయ రహదారి 163 అప్పా జంక్షన్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మించాలని ఎప్పటినుంచో ప్రతిపాదన ఉంది . అయితే ఈ రోడ్డుకు రెండు వైపులా కూడా చెట్లు విపరీతంగా ఉన్నాయి. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు ఇవ్వడం లేదు. అందువల్లే ఈ రోడ్డు నిర్మాణానికి అంతరాయం ఏర్పడుతోంది. హైదరాబాద్, బీజాపూర్ జాతీయ రహదారి 163(ఇది చేవెళ్ల వికారాబాద్ తాండూరు రూట్) పై గడచిన ఐదు సంవత్సరాల కాలంలో విపరీతమైన రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ రోడ్లు అత్యంత ఇరుకుగా ఉంటాయి. దీనికి తోడు షార్ప్ బెండ్స్ ప్రమాదకరంగా ఉంటాయి. ఈ రోడ్డు మీద ఓవర్ లోడ్ టిప్పర్లు నిత్యం వెళ్తూనే ఉంటాయి. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రతినెల రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. సోమవారం నాటి రోడ్డు ప్రమాదానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇక గత ఏడాది డిసెంబర్ 2న ఆలూరు గేటు వద్ద ఓ లారీ కూరగాయల విక్రయిస్తున్న వ్యాపారుల మీదకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు చూస్తుండగానే చనిపోయారు. పదిమంది అత్యంత తీవ్రంగా గాయపడ్డారు. అంతకంటే ముందు రోజు ఇదే ప్రాంతంలో ప్రమాదం జరిగింది. మిర్జాగూడ గేటు దగ్గర ఒక కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు.ఇదే ఏడాది ఆగస్టు 26న చేవెళ్ల బస్సు స్టాండ్ దగ్గర సిమెంట్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతురు దుర్మరణం చెందారు. పరిగి, రంగాపూర్ రహదారిలో ఆగి ఉన్న లారీని పెళ్లి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇక సోమవారం జరిగిన ప్రమాదంలో 20 మంది స్పాట్ లోనే చనిపోవడం ఆందోళన కలిగిస్తోంది. 2018 నుంచి ఇప్పటివరకు జరిగిన అనేక ప్రమాదాలలో 200 మంది చనిపోయారు. దాదాపు 600 మంది గాయపడ్డారు. గాయపడిన వారు మొత్తం దివ్యాంగులుగా మారిపోయారు.ఈ రోడ్డు మొత్తం సింగల్ లైన్ లోనే ఉంటుంది. దీనిని నాలుగు వరుసలుగా నిర్మించాలని 2021 లోనే చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కోరారు. ఈ రోడ్డు నిర్మాణానికి రేవంత్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసింది. అయితే ఇక్కడి రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత స్వార్థాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు పనులకు అడ్డంకులు సృష్టించారు. ఫలితంగా ఈ రోడ్డు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మారిపోయింది. రోడ్డు ఇరుకుగా ఉండటం వల్లే సోమవారం రెండు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదాల్లో 20 మంది చనిపోయారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లతోపాటు పదిమంది పురుషులు.. 9 మంది మహిళలు ఉన్నారు. అందులో ఒక చిన్నారి కూడా ఉండడం అత్యంత విషాదం.

## కర్ణాటకలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు తెలంగాణ వాసులు మృతి



బీదర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు, డీసీఎం వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి.

## బీటెక్ విద్యార్థి ఆత్మహత్య..

## రెచ్చిపోయిన సీఐ

చిత్తూరులోని సీతమ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ విద్యార్థి రుద్ర ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అతని కుటుంబ సభ్యులు న్యాయం కోసం కాలేజీ వద్ద ఆందోళనకు చేయడంతో వారిపై సీఐ రెచ్చిపోయారు. బిడ్డ మరణానికి కాలేజీ యాజమాన్యాన్ని ప్రశ్నించడానికి వచ్చిన కుటుంబికులను ఆయన బలవంతంగా తోసేశారు. దీనిపై న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# క్లైమాక్స్‌కి చేరిన బిహార్ పోల్‌సీన్..

# ఎక్కడ చూసిన కుప్పలు తెప్పలుగా..

పాట్నా, నవంబర్ 5, బిహార్ పోల్‌సీన్ క్లయిమాక్స్‌కి దగ్గరపడ్డంతో ప్రలోభాల పంపిణీ కూడా వేగం పుంజుకుంది. వస్తువులు, మద్యం, నగదుతో ఆగకుండా మాదకద్రవ్యాలు కూడా పంపిణీ చేస్తున్నారన్న వార్తలు రావడంతో ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ కొరడా ఝుళిపిస్తోంది. వీటి విలువ దాదాపు 108 కోట్లు ఉంటుందని ఎన్నికల సంఘం ప్రకటించింది.

క్లైమాక్స్‌కి చేరిన బిహార్ పోల్‌సీన్.. ఎక్కడ చూసిన కుప్పలు తెప్పలుగా..అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచీ బిహార్‌లో తాయిలాల జాతర షురూ అయింది. మేనిఫెస్టోల రూపంలో అధిష్టానాలు ప్రకటించే వరాల కంటే, చాటుమాటుగా గల్లీల్లో జరిగే పంపిణీలే ఎక్కువయ్యాయి. స్పెషల్ పికెట్‌లు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తూ, ప్రలోభాలకు చెక్ పెట్టే ప్రయత్నం చేసినా ఓటర్లను లోబర్చుకునే తంతు ఆగడం లేదు. బిహార్ సహా ఉపఎన్నికలు జరిగే అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటివరకూ 108 కోట్లు సీజ్ చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 9.62 కోట్ల నగదు, 42.14 కోట్ల విలువైన మద్యం, 5.8 కోట్ల ఆభరణాలు, 26 కోట్ల విలువైన మిగతా సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు అధికారులు.పదేళ్లుగా బిహార్‌లో మద్యపాన నిషేధం అమలవుతున్నప్పటికీ, ఓటర్లను ప్రలోభపెట్టడానికి పొరుగురాష్ట్రాల నుంచి లిక్కర్ తరలిస్తున్నాయి పొలిటికల్ పార్టీలు. విచిత్రం ఏంటంటే 24.61 కోట్ల విలువైన డ్రగ్స్ కూడా పట్టుబడ్డాయి. అ-విజిల్ యాప్‌ని ఉపయోగించి ఉల్లంఘనలపై ఎవరైనా నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఇలా వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది ఈసీ. బీహార్ అంతటా 824 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేసి, ఎక్కడికక్కడ ఆకస్మిక తనిఖీలు చేయిస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం.ఇండీ, ఎన్‌డీఏ కూటముల మధ్య ప్రతిష్టాత్మకంగా మారింది బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోరు. ఈనెల ఆరున, 11న రెండుదశలుగా పోలింగ్ జరిగే బిహార్ ఎన్నికల్లో 14న ఫలితాలొస్తాయి. బిహార్‌లో అవినీతి రహితంగా ఎన్నికలు నిర్వహించాలని ఎక్సైజ్, ఐటీ, కస్టమ్స్, రెవెన్యూ, ఈడీ విభాగాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది ఈసీ. హింస విషయంలో కూడా జీరో టాలరెన్స్ మెయిన్‌టెయిన్ చేస్తూ బిహార్ పోల్‌ను ఒక ఛాలెంజ్‌గా తీసుకుంది ఎలక్షన్ కమిషన్..

# ఐఓడి సంస్థ నుంచి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు

# అందుకున్న నారా భువనేశ్వరి




లండన్ లోని మే ఫెయిర్ హాలులో ఐఓడి సంస్థ అవార్డుల ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అందుకున్నారు. ప్రజా సేవ, సామాజిక ప్రభావం అంశాల్లో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను ప్రతిష్టాత్మక ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ నుంచి భువనేశ్వరికి అవార్డు లభించింది.హెరిటేజ్ ఫుడ్స్ కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. రిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలో నారా భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డు స్వీకరించారు.

జాతీయ స్థాయిలో ఎఫ్ఎంసీజీ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్ ను ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఐఓడి సంస్థ ఎంపిక చేసింది.

## ప్రేమపెల్లి ఇష్టం లేక కూతుర్ని కిడ్నాప్ చేసే యత్నం...

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కూతురు..



జగిత్యాల జిల్లాలో ప్రేమ పెళ్లి చేసుకున్న కూతురును పేరెంట్స్ కిడ్నాప్ యత్నం కలకలం సృష్టించింది. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ కు చెందిన తమ్మిశెట్టి ప్రియాంక, జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లికి చెందిన మర్రి రాకేష్ లు గత ఆరు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. కులాలు వేరు కావడంతో ప్రేమ పెళ్ళికి ప్రియాంక తల్లిదండ్రులు నిరాకరించారు. దీంతో ప్రేమికులు జులై 27న కులాంతర వివాహం చేసుకున్నారు. కూతురు ప్రేమ పెళ్లి ఇష్టం లేని ప్రియాంక తల్లిదండ్రులు ప్రియాంక రాకేష్ లను విడదీసేందుకు విఫల ప్రయత్నాలు కొనసాగించారు. కానీ ప్రియాంక రాకేష్ వైపు బలంగా నిలబడడంతో ఏమీ చేయలేకపోయారు. ప్రియాంక ప్రస్తుతం గర్భం దాల్చడంతో కూతురు బాగోగులను పట్టించుకున్నట్లు పేరెంట్స్ నటించి ఆసుపత్రి అని తీసుకెళ్లి కిడ్నాప్ యత్నించినట్లు ప్రియాంక పోలీసులకు ఫిర్యాదు చేసింది. పేరెంట్స్ తో పాటు బంధువుల నుంచి తనకు ప్రాణభయం ఉందని న్యాయం చేయాలని వేడుకుంది. పోలీసులు ప్రేమ జంటతో పాటు పేరెంట్స్ ని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి విచారణ చేపట్టారు.

## కార్తీక పౌర్ణమి సముద్ర స్నానం శుభప్రదం

మచిలీపట్నం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున పవిత్ర పుణ్య స్నానం ఆచరించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్థానం ఆచరించి పూజలు చేశారు. వేద పండితులతోసముద్ర హారతి కార్యక్రమం నిర్వహించారు.సముద్రంలో స్థానం చేసే భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గజతగాళ్లు పడవలను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పవిత్రమైనటువంటి మాసం కార్తీక మాసమని పౌర్ణమికి ఒక ప్రత్యేకత ఉందన్నారు ఈ సందర్భంగా మన ఆచారాలు సంస్కృతిని పెంపొందించే విధంగా ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కుక్క దాడిలో బాలుడికి గాయాలు

నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని హజ్గుల్ గ్రామంలో ఓ కుక్క దాడిలో రుద్రాన్స్ అనే బాలుడు గాయపడ్డాడు. మంగళవారం సాయంత్రం పాఠశాలలకు నుండి ఇంటికి వచ్చిన బాలుడు తమ ఇంటి సమీపంలో ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో కుక్క ఒక్కసారిగా రుద్రాన్స్ పై దాడి చేయగా అరుపులు వేశాడు. ఇది గమనించిన స్థానికులు కుక్కను తరిమివేయడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. బాలుడిని కుటుంబీకులు భైంసా ఏరియా హాస్పిటల్ కు తీసుకొచ్చి చికిత్సలు చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కుక్కల భారి నుండి తమను కాపాడాలని అధికారులను కోరుతున్నారు..

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తి ఆత్మహత్య

రాచకొండ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణంచ జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య చేసుకున్నాడు. ఒంటిపై పెట్రోల్ పోసుకుని సింగిరెడ్డి మీన్ రెడ్డి(32) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుశాయిగూడా ట్రాఫిఫ్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మీన్ రెడ్డి దమ్మాయిగూడా నివాసి గా గుర్తించారు. మంగళవారం అర్ధరాత్రి సుమారు రెండు గంటలకు సంఘటన జరిగినట్లు సమాచారం, డ్రంక్ అండ్ డ్రైవ్ లో 120 వచ్చింది అని కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు.

## ఇంద్రకీలాద్రి లో శోభాయమానంగా పౌర్ణమి గిరి ప్రదక్షిణ

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారి పౌర్ణమి గిరి ప్రదక్షిణ కార్తీక పౌర్ణమి బుధవారం వేకువజామున అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారి గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) వి.కె. శీనానాయక్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, దృష్టి దోష నివారణకు గుమ్మడికాయను కొట్టారు. గిరి ప్రదక్షిణలో అశేష భక్తజనం ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఈవో శీనా నాయక్, ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ, ముఖ్య అతిథులు శ్రీనివాస్ శాస్త్రి తో కలసి భక్తులతో శ్రీ అమ్మవారి గిరిప్రదక్షిణకు పాదయాత్రగా ముందుకు సాగారు. వేకువజామునే వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కనుల పండువగా జరిగిన ఈ దృశ్యాన్ని తిలకించిన భక్తులు ఆనందంలో మునిగిపోయారు. పౌర్ణమి గిరి ప్రదక్షిణ విజయవంతంగా ముగిసింది.
కార్తీక పౌర్ణమి రోజున ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వల్ల కోరికలు నెరవేరి, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. గిరి ప్రదక్షిణ సాంప్రదాయాన్ని అనుసరించి వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు పొందుతారు

## కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తాకిడి

మేడ్చల్ కీసర గుట్టలో ప్రసిద్ధిగాంచిన దేవాలయం,స్వయంభూ గా వెలిసిన శ్రీ భవాని శివదుర్గ సమేత శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయానికి వేకువజామునే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆ పరమ శివుడిని భక్తులు దర్శించుకుని,స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయం వెలుపల కొలువైన శివలింగాలకు మహిళలు పాలాభిషేకం చేసారు. ఆలయంలో మహిళలు కుటుంబ సమేతంగా కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ,కార్యనిర్వహణ అధికారి కట్ట సుధాకర్ రెడ్డి తెలిపారు

# రోడ్ల దుస్థితి పై ప్రజల ఆగ్రహం

చేవెళ్ల బస్సు ప్రమాదం జరిగిన తర్వాత వికారాబాద్ జిల్లాలో అధికారుల పాలకులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు ప్రజా ఆగ్రహానికి గురి అవుతున్నారు. పెద్దేముల్ మండలం బుద్దారం గ్రామస్థులు ధర్నాకు దిగారు. తాండూర్ -సంగారెడ్డి రోడ్డు కు మరమ్మతులు చేయాలని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

# ఎంపి కొండాకు షార్ట్ టర్మ్ మెమరీ లాస్ వుంది

హైదరాబాద్ బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి షార్ట్ టర్మ్ మెమొరీ లాస్ ఉందని అనిపిస్తుందని బీఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి అన్నారు. ఆయన ఎప్పుడు ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం అవ్వట్లేదు. ఆసుపత్రిలో 20 మంది చనిపోయి పడి ఉంటే.. ఏడుస్తున్న కుటుంబసభ్యులు ముందు మనసున్న వ్యక్తి రాజకీయాలు మాట్లాడుతారా? బుద్ధి ఉన్న వాడు ఎవరన్న బాధలో ఉన్న కుటుంబాల ముందు బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు రోడ్డులు మరమ్మతులు చేయలేదని మాట్లాడుతారా? 10 సంవత్సరాలలో 5 ఏండ్లు బీజేపీ నుండి నువ్వే కదా అక్కడ ఎంపీగా ఉంది.. అది ఏమో నేషనల్ హైవేస్. ఈ రెండు సంవత్సరాలు అధికారంలో ఏ పార్టీ ఉంది.....? ముఖ్యమంత్రి ని అడగాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఎందుకు అనిపించలేదని ప్రశ్నించారు.

## భద్రాద్రి గోదావరిలో భక్తుల పుణ్య స్నానాలు

భద్రాచలం కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారు జాము నుంచే భక్తులు పవిత్ర పుణ్య గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, దీపాలు వెలిగించి, సమీప శివాలయాల్లో 365 ఒత్తులు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీక పౌర్ణమి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది లో దీపాలు వెలిగించి, నది ఒడ్డున దీపారాధన చేశారు.అనంతరం శివాలయాల్లో అభిషేకాలు,పూజలు నిర్వహించారు. కార్తీకమాసంలో ఉపవాస దీక్షలు చేసి,గోదావరి నది స్నానాలు ఆచరించి,దీపారాధన చేస్తే తాము తెలిసీ తెలియక చేసిన తప్పులు తొలగించి,ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం.ఈ మాసంలో గోదావరి నది లో 365 వొత్తులు వెలిగించి, దీపారాధన చేస్తే పుణ్యఫలాలు సిద్ధిస్తాయని కూడా భక్తుల నమ్మకం.కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు భక్తులకు ఎంతో ప్రీతికరమైనవి.

# స్మార్ట్ సిటీ ఎక్స్ పో లో పాల్గొన్న కమిషనర్ ఎన్. మౌర్య.




స్పెయిన్ లోని భార్సిలోన పట్టణంలో జరుగుతున్న ప్రపంచ స్మార్ట్ సిటీ కాంగ్రెస్ ఎక్స్పో లో తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య, విశాఖపట్టణం కమిషనర్ కేతన్ భార్గవ్ పాల్గొన్నారు. స్పెయిన్ లోని భార్శిలోన పట్టణంలో ప్రపంచ స్మార్ట్ సిటీ కాంగ్రెస్ ఎక్స్ పో నిర్వహిస్తున్నారు. ఈ ఎక్స్పో కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున రాష్ట్ర పట్టణాభివృద్ధి మరియు పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. మౌర్య లు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ ఎక్స్పో జరగనుంది.

# ఏఐ ఒక్క సాధనం కాదు

## అది భవిష్యత్తును నిర్మించే శక్తి అపోలో యూనివర్శిటీ విసి డా. హెచ్. వినోద్ భట్




చిత్తూరు, నవంబర్ 5 ది ఆపోలో యూనివర్శిటీలో యునిసెఫ్, స్కిల్ రూట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన "ఉచిత కృత్రిమ మేధస్సు ? చాట్‌జిపిటి శిక్షణా కార్యక్రమం" బుధవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణా తరగతులను వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డా. వినోద్ భట్ మాట్లాడుతూ? "కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇప్పుడు ప్రతి రంగంలో విస్తరిస్తోంది. విద్యార్థులు దీనికి అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. ఏఐ కేవలం ఇంజనీరింగ్ విభాగానికి మాత్రమే పరిమితం కాకుండా, వైద్య రంగం సహా అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. భవిష్యత్తులో ప్రతి రంగంలోనూ ఏఐ ప్రాధాన్యం మరింతగా పెరుగుతుంది. ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు, గ్లోబల్ స్థాయిలో పోటీకి సిద్ధం కావడంలో కూడా ఎంతో సహాయపడతాయి" అని తెలిపారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ డా. డి. జగదీశన్ మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల ప్రత్యక్ష బోధన శిక్షణ కార్యక్రమంలో, వివిధ పరిశ్రమల నుండి వచ్చిన ఆరుగురు నిపుణులు విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ), జనరేటివ్ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు కృత్రిమ మేధస్సు యొక్క మూల సూత్రాలు, దాని పారిశ్రామిక వినియోగాలు, భవిష్యత్తు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన పొందనున్నారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు యునిసెఫ్ ధృవపత్రాలు అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో స్కిల్ రూట్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ భూపతి, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు ప్రొఫెసర్ మురలీకృష్ణ, డా. సుదీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం తడిచిందని అధైర్యపడవద్దు

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

-రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్ల


-మంథని ఏఎంసి, ఎక్లాస్ పూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

-మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న



మంథని వర్షాలకు ధాన్యం తడిసినప్పటికి రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. బుధవారం మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఎక్లాస్ పూర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతామని అన్నారు. రైతుల ఇబ్బందులు గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్మించడం జరిగినీదని, దీనిని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారం తో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని ప్రత్యేక పరిస్తితుల కారణంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి రాలేక పోయారని, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారనీభించుకోవడం జరిగిందని తెలిపారు. . హమాలి సమస్య అయినా, ఇతర సమస్య అయినా ఏ సమస్య వచ్చినా సింగిల్ విండో, ఏఎంసి పాలకవర్గం, సంఘ సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరుపుతామని తెలిపారు. ఎన్నికలకు ముందు మానిపేస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు మానిపేస్టో లో పెట్టిన మాదిరిగా కాంగ్రెస్ అధికారం లోకి రావడం తోనే సన్న వడ్ల కు క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లింపు జరిగిందని తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర తో పాటు సన్న వడ్లు క్వింటాల్ కు రూ.500 బోనస్ పొందాలని కోరారు. రైతులు సుభిక్షంగా ఉండాలని తపన పడే నాయకుడు మన శ్రీధర్ బాబు అని అన్నారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి-మొండయ్య, దేవల్ల విజయ్ కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అంకుస్, ఓదెలు, ఊదరి శంకర్, జగన్ మోహన్ రావు, మంథని రాజు, నర్సింగరావు, గడ్డం పోచం, రావికంటి వెంకటేష్, టీజీఈఆర్సి సలహాదారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కో ఆర్డినేషన్ సభ్యుడు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, బూడిద శంకర్, ఆకుల కిరణ్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, అరెల్లి కిరణ్ గౌడ్, మంథని శ్రీనివాస్, పర్శవేన మోహన్, ఆర్ల నాగరాజు, అక్కపాక సది, అయిలి శ్రీనివాస్, చొప్పకట్ల హనుమంతు, రాం రాజశేఖర్, సేమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, పుల్లె రవి, కొండ మహేందర్, బొడ్డు శ్రీనివాస్, పేరవేన రాజేష్, అర్థం సదానందం, నాంపల్లి సతీష్, రాదారపు నితీష్, శైలెందర్, రంజిత్, ఇందారపు సది, మార్కెట్ కమిటి సెక్రటరీ సతీష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అభివృద్ధి పనులల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి



జ య ౯ ం శ ౯ ం క ౯ ం౯ భూపాలపల్లి.నవంబర్ 05, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం దేవాలయం అభివృద్ధి పనులలో పురోగతి, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ, పంచాయతీరాజ్, కాటారం సబ్ కలెక్టర్, విద్యుత్, ఈఓ కాళేశ్వరం, డీపీఓ, సీపీఓ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్?1, దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం అభివృద్ధి పనులలో అమలు వేగాన్ని పెంచాలని, నాణ్యత పర్యవేక్షణలో ఎక్కడా రాజీ పడరాదని ఆదేశించారు. పెండింగ్ పనులను సమయానికి పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తాజా అప్‌డేట్లతో, ప్రగతి నివేదికలు, అవసరాలు, పెండింగ్ సమస్యలు, అలాగే ఫీల్డ్ పనులకు సంబంధించిన ఫోటో డాక్యుమెంటేషన్ అందించేయాలి కలెక్టర్ స్పష్టం చేశారు.అధికారులతో సమన్వయంతో పనులను క్రమం తప్పకుండా పరిశీలించి, నాణ్యతగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారా సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇరిగేషన్, ప్రణాళిక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ బైఎలక్షన్ వేళ ఎల్లారెడ్డిలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

హైదరాబాద్ జూబ్లీహిల్స్, నవంబర్ 5జూబ్లీహిల్స్ బైఎలక్షన్ నేపథ్యంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం ఎల్లారెడ్డి ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన బస్తీవాసులతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. బస్తీవాసులు మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడుతూ, "గత 25 ఏళు ్లగా ఎటువంటి ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోలేదు. అయితే, ఈ రెండు సంవత్సరాల్లోనే రోడ్ల పనులు ప్రారంభమయ్యాయి. మా ఎల్లారెడ్డి ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు పూర్తి మద్దతు ఇస్తాం. ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తాం" అని తెలిపారు. డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు స్థానికులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మైనార్టీ వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సమానాభివృద్ధి జరుగుతోంది" అని తెలిపారు. మైనార్టీ వర్గాల నాయకులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, "మా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుంటున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలని అన్నారు.

## కరాటే ఛాంపియన్ షిప్ విజేతకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ నియోజకవర్గం లోని బాలంరాయికి చెందిన మంచోళ్ళ సాయికుమార్ థాయిలాండ్ లో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 1 వ తేదీ వరకు నిర్వహించిన వరల్డ్ యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్ - 2025 లో భారతదేశం నుంచి కియో జపాన్ షోటోకన్ కరాటే అసోసియేషన్ ఇండియా తరపున పాల్గొన్నారు .ఆ పోటీలలో సాయి కుమార్ గారు బంగారు పతకం సాధించి ఈరోజు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారిని కోచ్ షేక్ ఖలీం గారితో పాటు కలిసి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.సాయి కుమార్ ను,వారి కోచ్ షేక్ ఖలీం గార్లను ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు మనస్ఫూర్తిగా అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించి, తన వంతు మాత్రమే కాకుండా ప్రభుత్వం తరపున కూడా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందేలా చూస్తానని చెప్పారు.

# పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలము లోని ఎర్రగుంట మరియు తాడిచర్ల శివారులోని అధిక వర్షాల కారణంగా నీట మునిగిన మిరప తోటలను బుధవారం జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్శన సందర్భంగా ఆయన రైతులతో చర్చించి, పంటను రక్షించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. తక్షణ చర్యలుతోటల్లో నిల్వ నీటిని వెంటనే బయటకు వెళ్లేలా గుంటలు, కాలువలు త్రవ్వి డ్రైనేజీ సదుపాయాలు ఏర్పాటు చేయాలి. తోట చుట్టూ నీటి ప్రవాహం సులభంగా ఉండేలా కాల్వలు, నాళాలు శుభ్రం చేయాలి. ఈ కింద తెలిపిన నివారణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. 1. వేరుల కుళ్ళు వ్యాధి నివారణఅధిక తేమ కారణంగా వేరుల కుళ్ళు వ్యాధి వచ్చే అవకాశముందని దీని నివారణ కొరకు నీరు తగ్గిన వెంటనే ట్రైకోడెర్మా విరైడే లేదా ప్సూడోమోనాస్ ఫ్లోరసెన్స్ కలిగిన జైవ నాశనకారిని వేర్ల చుట్టూ పిచికారీ చేయాలి. 1 కిలో ట్రైకోడెర్మా + 100 కిలోల పూడి ఆవు పేడ లేదా ఎరువులో కలిపి తోటలో చల్లడం ద్వారా వేరుల వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. జీవ సంబంధిత పద్ధతులతో పాటు అవసరమైతే రసాయనిక ఫంగిసైడ్‌లను కూడా వాడవచ్చని సూచించారు. రసాయనిక నియంత్రణ చర్యలలో భాగంగా, వేరుల కుళ్ళు నివారణకుకాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా/లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి లేదా మెటాలాక్సిల్ + మాంకోజెబ్ 2.5 గ్రా/లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలి. మిరప మొక్కల పునరుద్ధరణ చర్యలునీరు తగ్గిన తర్వాత, మొక్కలు తిరిగి పుంజుకునేందుకు హ్యూమిక్ యాసిడ్ లేదా అమినో యాసిడ్ 3 మి.లీ/లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అలాగే మైక్రోన్యూట్రియెంట్స్ కలిపి పిచికారీ చేయడం ద్వారా మొక్కలు పునరుద్ధరించుకుని ఆకులు తిరిగి పచ్చగా మారుతాయని తెలిపారు.

# ఎన్నికల ప్రచారంలో మాధవ్ బిజీ బిజీ



హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికల సందర్భంగా ఈరోజు బోరబండ బూత్ లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తరపున ఇంటింటి ప్రచారం చెప్పారు ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్. ఇంటింటి ప్రచారం తో పాటు ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాధవ్ కు ఘనస్వాగతం పలికారు. హారతులు పట్టి తిలకం దిద్దారు. బిజెపి ఓటు ఎందుకు వేయాలి అనే అంశంపై మాధవ్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లలో మాట్లాడారు. బిజెపి కి ఓటు వేయడం ద్వారా అభివృద్ధి నినాదానికి మద్దతు పలికినట్లు అవుతుందని వివరించారు. వెంగళరావు నగర్ లో కూడా మాధవ్ ప్రచారం కొనసాగించారు

## దుర్గమ్మ సన్నిధిలో సినీ హీరో నారా రోహిత్ దంపతులు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మవారిని సినీ హీరో నారా రోహిత్, ఆయన సతీమణి శిరీష దంపతులు నేడు దర్శించుకున్నారు. ఇటీవల వివాహ బంధంతో ఒక్కటైన నూతన దంపతులు అమ్మవారి ఆశీస్సుల కోసం ఆలయాన్ని సందర్శించారు.

నారా రోహిత్ దంపతులకు దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) వి.కె. శీనా నాయక్ స్వయంగా నూతన దంపతులను సాదరంగా ఆహ్వానించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం వేద పండితులు నారా రోహిత్ దంపతులకు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం, చైర్మన్ మరియు ఈఓ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి, వారి వైవాహిక జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.

# రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు




తిరుపతి రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిపింది. ఏసీబీ అధికారి మల్లికార్జున నేతృత్వంలో రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతూ అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసినట్లు గుర్తించారు. క్రయవిక్రయ పత్రాలు కూడా ఇక్కడే రిజిస్ట్రేషన్ జరుగుతున్న నేపథ్యంలో కొనుగోలుదారులను కూడా ఏసీబీ అధికారులు విచారణ చేశారు. తనిఖీలలో ముఖ్యంగా మూడు కీలక అంశాలపై అధికారులు దృష్టి సారించారు:అక్రమ రిజిస్ట్రేషన్లు: కోర్టులో పెండింగ్‌లో ఉన్న భూములను సైతం రిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణలపై ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు. పెండింగ్‌లో ఉంచాల్సిన రిజిస్ట్రేషన్లను కూడా పూర్తి చేశారనే ఫిర్యాదులు అందడంతో, ఆయా డాక్యుమెంట్ల వివరాలను సేకరించారు.ప్రాంతేతర రిజిస్ట్రేషన్లు: రేణిగుంట మండలానికి, తిరుపతి జిల్లాకు సంబంధించిన ప్రాంతాలు కాకుండా, ఇతర రాష్ట్రాల నుంచి లేదా దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి గల కారణాలను అధికారులు ఆరా తీస్తున్నారు. స్థానికేతరులు ఇక్కడ భూములు లేదా ఆస్తులు రిజిస్టర్ చేసుకోవడం వెనుక ఏమైనా అక్రమాలు దాగి ఉన్నాయా అనే కోణంలో విచారణ చేస్తున్నారు.క్రయ విక్రయాల విచారణ: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎలా జరుగుతోంది, ప్రజల నుంచి ఎంత మొత్తంలో రుసుము వసూలు చేస్తున్నారు, అనే విషయాలను తెలుసుకునేందుకు ఏసీబీ అధికారులు అక్కడున్న ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా ప్రశ్నించి వివరాలు సేకరిస్తున్నారు. తాళాలు వేసిన డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాలు...ఏసీబీ దాడులు ప్రారంభం కాగానే, రిజిస్ట్రార్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లోని వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. సాధారణంగా రద్దీగా ఉండే డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాలు, స్టాంప్ వెండర్ల దుకాణాలు అన్నీ హడావుడిగా మూతబడ్డాయి. ముఖ్యంగా లైసెన్స్ లేని ప్రైవేజు స్టాంప్ వెండర్లు మరియు డాక్యుమెంట్ రైటర్లు తమ కార్యాలయాలకు తాళాలు వేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో దళారులు మరియు అనధికార వ్యక్తుల పాత్ర ఎంతవరకు ఉందో ఈ సంఘటన స్పష్టం చేస్తోంది.

# ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాల లోని సమావేశపు హాల్లో బుధవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆళ్లగడ్డ శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తుందని అని అన్నారు. ప్రతి సంవత్సరం మా శాఖ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, ట్రెజరర్ జర్నలిస్టు నాగరాజు, సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు అక్షింతల శ్రీనివాసులు, మహమ్మద్ హుస్సేన్, దర్శన్ వల్లంకొండు, డిడి భాష సభ్యులు పాల్గొన్నారు

# బైకు పై మంత్రి పొనం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడా డివిజన్ శ్రీ కృష్ణ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యూసుఫ్ గూడా డివిజన్ లోని వెంకటగిరి వాటర్ , కృష్ణ నగర్ బి - బ్లాక్ , యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ వరకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శివసేన రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఒక్కో ఓటరు తో ఆప్యాయంగా మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

తరువాత యూసుఫ్ గూడా డివిజన్ లోని శ్రీ కృష్ణ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి పిల్లి పద్మ ఆంజనేయులు యాదవ్ నివాసంలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శివసేన రెడ్డి భోజనం చేశారు. ప్రభుత్వం నుండి అందిస్తున్న సన్న బియ్యం వస్తున్నాయా అని లబ్ధిదారులతో మాట్లాడారు. గతంలో రేషన్ ద్వారా వచ్చే బియ్యం తినలేకుండా ఉండేవని.. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం చాలా బాగున్నాయని ఇంటి యజమాని అన్నారు.

తాము చాల సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నామని ప్రభుత్వం రాగానే రేషన్ కార్డులు పంపిణీ చేసిందని ఇంటి యజమాని పిల్లి పద్మ సంతోషాన్ని వ్యక్తం చేసింది.

మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తుందని,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. సన్న బియ్యం వడ్డించి భోజనానికి ఆహ్వానించిన పిల్లి పద్మ కు ధన్యవాదాలు తెలిపారు..

## తేలియాడే జాతీయ ఉద్యానవనం లోక్ తక్ సరస్సును సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్ దేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఇదేలోక్ తక్ సరస్సును పర్యాటక అభివృద్ధిపై ఆరా తీసిన కేంద్ర మంత్రి.మణిపూర్ పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రపంచంలోనే తేలియాడే జాతీయ ఉద్యానవనంగా పేరొందిన లోక్ తక్ సరస్సు ను సందర్శించారు. ఈ సరస్సు ఆద్యంతం పరిశీలించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి బోట్ ఎక్కి అరగంటపాటు తిరిగారు. ఈ సరస్సు విశేషాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం. మణిపూర్ రాజధాని ఇంఫాల్ కు 48 కి.మీల దూరంలోనున్న బిష్ణుపూర్ జిల్లాలో ఈ లోక్ తక్ సరస్సు ఉంది. భారతదేశంలోనే అతిపెద్ద మంచి నీటి సరస్సు ఇది. 250 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. ఫుందిస్ అని పిలువబడే తేలియాడే దీవులవల్ల ఈ లోక్ తక్ సరస్సు ప్రసిద్ధి చెందింది. ఇవి వృక్షజాలం, నేల, సేంద్రియ పదార్థాలతో ఏర్పడినవి. ప్రపంచంలోనే ఏకైక తేలియాడే జాతీయ ఉద్యానవనం ఇదే కావడం విశేషం.అట్లాగే మణిపూర్ రాష్ట్ర జంతువు సంగై జింక, ఈ లోక్ తక్ సరస్సు నివాస స్థలం కూడా. ఈ సరస్సులో 100 కంటే ఎక్కువ రకాల పక్షులు, 200 కంటే ఎక్కువ రకాల జల వృక్షాలు ఇక్కడ ఉన్నాయి. స్థానిక ప్రజలకు ఈ మంచినీటి సరస్సు జీవనాధారం. నీటిపారుదల, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కోసం ఈ సరస్సును ఉపయోగిస్తారు. వేలాది మంది మత్స్యకారులు, రైతులు ఈ సరస్సుపైనే ఆధారపడుతున్నారు. లోక్తక్ హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ 105 మెగావాట్లు, ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.వాస్తానికి వేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యావరణ పర్యాటక కేంద్రమని, మణిపూర్ లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుతం పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గిందని అధికారులు కేంద్ర మంత్రికి తెలిపారు. ఈ సరస్సు అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలను పంపాలని కేంద్రంతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అనంతరం చుర్ చాంద్ పూర్ జిల్లా అభివృద్ధి, స్థానిక సమస్యలపై స్థానిక జిల్లా కలెక్టర్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కరం కోసం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రం, రాజధాని వరకు రవాణా సౌకర్యం లేదని, ప్రధానంగా దీనిపై దృష్టి సారించాలని అధికారులు కోరారు. చుర్ చాంద్ పూర్ సహా మణిపూర్ అభివృద్ధికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తోందని, తగిన ప్రతిపాదనలు పంపితే తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

# ఎపిఎస్ పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఈవి చార్జింగ్

### ప్రయోగాత్మకంగా విద్యుత్ ఉద్యోగుల గృహాలకు ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లు

### 11కెవి ఫీడర్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వేగవంతం

### ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

తిరుపతి, నవంబరు 5: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జాతీయ రహదారుల్లో విద్యుత్‌వాహన వినియోగదారుల సౌకర్యార్థం ఎపిఎస్ పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వెహికల్ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతి ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి బుధవారం డైరెక్టర్లు పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్య, కె. రామమోహన్ రావులతో కలిసి 9 జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో జాతీయ రహదారి పక్కన వున్న సబ్-స్టేషన్ల ప్రాంగణంలో ఈవి చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అనువుగా వున్న ప్రాంతాలను గుర్తించాలని ఎస్ఈలను ఆదేశించారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పాటు చేసి వున్న ఈవి చార్జింగ్ స్టేషన్లను పరిశీలించి, అధ్యయనం చేయాలని సూచించారు. సబ్-స్టేషన్లతో పాటు ప్రభుత్వ స్థలాలు, ఆసుపత్రులు తదితర ప్రాంతాలను కూడా పరిశీలించాలన్నారు. ఈ అంశంపై వారం రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో ఒక్కో జిల్లాలో 100 మంది విద్యుత్ ఉద్యోగుల స్వగృహాలకు ప్రయోగాత్మకంగా ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లను అమర్చడం ద్వారా వాటి పనితీరును అధ్యయనం చేయాలని సూచించారు. ఈ-వ్యాలెట్ రీచార్జింగ్ ప్రక్రియ, ఎస్ఎమ్ఎస్ అలర్ట్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, వినియోగంపై పూర్తి స్థాయిలో నమ్మకం కలిగిన తర్వాతే వాటిని వినియోగదారులకు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎపిఎస్ పిడిసిఎల్ పరిధిలో 11కెవి ఫీడర్లకు స్మార్ట్ మీటర్లను అమర్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లకు మీటర్లను అమర్చే పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ జె. రమణా దేవి, 9 జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లు చంద్ర శేఖర్ రావు, ఇస్మాయిల్ అహ్మద్, రాఘవేంద్ర, శేషాద్రి శేఖర్, రమణ, ప్రదీప్ కుమార్, సుధాకర్, సంపత్ కుమార్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 120 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. 120 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేపట్టారు.ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, విజయనగరం జిల్లాలోని భోగాపురం తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.

# డేంజర్ లో సింగూర్ డ్యాం డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానల్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 05 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల బాగా రెడ్డి సింగూర్ డ్యాం, రంగారెడ్డి హైదరాబాద్ జంట నగరాలకు, త్రాగునీరు, ఉమ్మడి మెదక్ జిల్లాకు సాగునీరు అందిస్తోంది, అయితే అది ఇప్పుడు, డేంజర్ జోన్ లో ఉందని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు సూచించారు, డ్యాం రివీట్మెంటు, దెబ్బతినడంతో, ఏ క్షణంలో అయినా ప్రమాదం జరగచ్చని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, డ్యామ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు, దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ప్రాజెక్టు మరమతులకు నోచుకోకపోవడంతో, డేంజర్ జోన్ లో ఉందని చెప్పొచ్చు, ఈ ప్రాజెక్టు నిర్మాణం 1976లో ప్రారంభించి, 1989 ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయింది, 35, ఏళ్ల నాటి ప్రాజెక్ట్, పాడైపోయి, మరమతులకు నోచుకోక ప్రమాదం అంచున ఉంది, ఎగువ నుండి భారీ వరద వస్తుంది, మరమ్మతులు చేపట్టకపోవడంతో, ఈ ప్రాజెక్టు సేఫ్టీ పై ఆందోళన నెలకొంది, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, క్షేత్ర స్థాయిలో పరిశీలించారు, మరమ్మతులు చేస్తామన్నారు కానీ, ఇప్పటివరకు అది అమలు కాలేదు, మరోవైపు జలాశయానికి తక్షణమే మరమ్మత్తులు నిర్వహించకుంటే, ఏ క్షణమైనా జలాశయం తెగిపోయి, దిగువ ప్రాంతాల్లో భారీ ప్రాణ ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని, ప్రభుత్వం నియమించిన డ్యాం సేఫ్టీ రివ్యూ ప్యానల్ హెచ్చరించింది, ఏదైతే





ఆనకట్టకు సంబంధించి రౌతులు పెట్టారో అవన్నీ ఇప్పుడు ఊడిపోతు నీల్లలోకి జారిపోతున్న పరిస్థితి, ప్రాజెక్ట్ అధికారులు వెంటనే స్పందించాలంటూ, చాలా రోజుల క్రితమే చెప్పినప్పటికీ, ఇక్కడున్న అధికారులు ఎవరూ కూడా రెస్పాండ్ కాలేదని చెప్పాలి, గత నెల రోజుల క్రితం పడిన భారీ వర్షాలకు, ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరినప్పటికీ, డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచన మేరకు, ప్రాజెక్టులో ప్రస్తుతం 16 టీఎంసీల కంటే ఎక్కువ నీరు ఉంచడం లేదు, ప్రాజెక్టు కెపాసిటీ 29.917, టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో, 16 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంచి మిగిలిన నీటినంత, దిగువకు విడుదల చేస్తున్నారు, అయితే ఈ ఆనకట్ట పరిస్థితి మాత్రం చాలా దారుణంగా ఉంది, ఏ క్షణంలో అయినా తెగిపోయే అవకాశం ఉందని చెప్పొచ్చు, వాస్తవ డిజైన్ల ప్రకారం, ప్రాజెక్టులో నీటి నిలువలు,517.8, మీటర్లకు మించకుండా నిర్వహించాల్సి ఉంది కొనేళ్లుగా సింగర్ ప్రాజెక్టులో, సామర్థ్యానికి మించి,522, మీటర్ల మేర, నీటి నిలువలు కొనసాగిస్తుండడంతో, జలాశయం తీవ్రంగా దెబ్బ తిందని అధికారులు తమ నివేదంలో వివరించారు,

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ ఐదు ( ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి బాధిత కుటుంబానికి ఎన్ఓసి అందజేసిన గూడెం రాములు యాదవ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్మర్పల్లి : పేద ప్రజల కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన సాగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్,

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ అన్నారు. పట్లూర్ గ్రామానికి చెందిన అవుసలి గంగాధర్ అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న సమయంలో పేద కుటుంబానికి చెందిన వారు కావడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, ఈ విషయం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లాడంతో బాధిత కుటుంబానికి రూ.రెండు లక్షల రూపాయల ఎల్ఓసి నీ మంజూరు చేయించారు.మంగళవారం రాత్రి మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయ ఆవరణ లో స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యుల కు అందించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి సహాయం చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.సమస్యలు ఎదుర్కొంటున్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రజలకు అవసరం ఉన్నప్పుడు ప్రభుత్వం చేయూతనిచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం అని తెలిపారు. ఆపదలో అధుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ , రాములు యాదవ్, సురేష్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచన్న, చాట్ల రాకేష్, నపరి రాజు, నందు ప్రకాష్, సురేష్, సాయి, సలీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## కూతురితో కలిసి ఆత్మహత్య

హైదరాబాద్, నవంబర్ 5, కుటుంబ కలహాలతో ఓ వివాహిత తన రెండేళ్ల కుమార్తెతో కలిసి ట్యాంక్ బండ్ లో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బహదూర్‌పురలో నివాసముంటూ వ్యాపారం చేస్తున్న పృద్విలాల్, చార్టెడ్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న కీర్తిక అగర్వాల్(28) దంపతులకు రెండేళ్ల కుమార్తె బియ్యారా ఉంది. అయితే ఈ దంపతుల మధ్య గొడవలు తలెత్తడంతో వీరు రెండేళ్ల నుంచి దూరంగా ఉంటున్నారు. కీర్తిక బహదూర్‌పురలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్ద కుమార్తెతో కలిసి ఉంటోంది. ఇంతలో ఏం జరిగిందో తెలియదుగానీ.. ఈనెల 2న రెండేళ్ల కూతురుతో కలిసి కీర్తిక అగర్వాల్ ట్యాంక్ బండ్ లో దూకి ఆత్మహత్యకు పాల్పడింది.నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వివరాలు లభ్యం కాకపోవడంతో మార్చురీకి పోలీసులు తరలించారు. తమ కుమార్తె, మనుమరాలు కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆత్మహత్యకు పాల్పడిన మహిళ కీర్తిక అగర్వాల్ గా పోలీసులు గుర్తించారు. దీంతో వెంటనే ఆమె తల్లిదండ్రులకు లేక్ పోలీసులు సమాచారం అందించారు. మంగళవారం పాప మృతదేహాన్ని గుర్తించారు.తల్లి కూతుర్ల మృతదేహాలను ఎమ్మార్వో సమక్షంలో గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. ఆత్మహత్య చేసుకున్న కీర్తిక అగర్వాల్(28) ఓ ప్రైవేట్ కంపెనీలో సంవత్సరానికి రూ. 25 లక్షల ప్యాకేజీలో చార్టెడ్ అకౌంట్ గా పని చేస్తుంది. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణమని పోలీసులు అంటున్నారు.

# దొంగను చాకచక్యంగా పట్టుకున్న జమ్మికుంట పోలీసులు

## వరుస దొంగతనాలు చేసిన దొంగ అరెస్ట్. సిబ్బందిని అభినందించిన హుజురాబాద్ ఏసీపీ మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్.




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05**జమ్మికుంట పట్టణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కె రామకృష్ణ గౌడ్ తన సిబ్బందితో కలిసి మోతుకులగూడెం చౌరస్తా ప్రాంతంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ఆటో నంబర్ టిజి 25 టి 0229 అనుమానాస్పదంగా కనిపించగా ఆటోను ఆపి తనిఖీ చేయగా ఆటో లోపల ఎరుపు రంగు గడ్డపార పై భాగంలో కట్టి వున్నది. దాని పై అనుమానం రావడంతో, డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారించగా తన పేరు సోమ సారయ్య.జమ్మికుంట నివాసి అని తెలిపాడు. తనను పోలీసులు విచారించినప్పుడు తాను 2010 సంవత్సరంలో తన భార్య సోమ సత్యమ్మను హత్య చేసిన కేసులో జీవిత ఖైదు శిక్ష పడిందని సుమారు 15 సంవత్సరాలు జైలులో శిక్ష అనుభవించాడు. జైల్లో ఉన్న సమయంలో కొంతమంది దొంగలతో పరిచయం ఏర్పడి. వారివద్ద నుండి దొంగతనాలు చేసి సులభంగా డబ్బు సంపాదించవచ్చని నేర్చుకున్నట్లు తెలిపాడు. జైలు నుండి విడుదలైన అనంతరం జీవనోపాధి కోసం ఒక ప్యాసింజర్ ఆటో కొనుగోలు చేసి దానిని నడుపుతూ ఆదాయం తక్కువగా ఉండటంతో సులువైన మార్గంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. తన ఆటోలో గడ్డపారను ఎల్లప్పుడూ ఉంచుకొని, రాత్రి సమయాల్లో షాపులను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేసినట్లు తెలిపాడు. చేసిన నేరాలు మొదటి నేరం-ధర్మారం గ్రామంలో ఉన్న ఒక ఇంటిలో తలుపు తాళం విరగగొట్టి అక్రమంగా ప్రవేశించి. ఇంటిలోపల ఉన్న అల్మరా తాళం పగలగొట్టి దానిలో నుండి సుమారు 1/4తులల బంగారం నగదు రూ.20,000/- దొంగతనం చేశాడు బంగారాన్ని హన్మకొండ బస్ స్టాండు వద్ద ఒక తెలియని వ్యక్తికి అమ్మి సొమ్ము చేసుకున్నారు.కల్యాణ్ జువెల్లర్స్, జమ్మికుంట షాపు షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి, 2 కిలోల వెండి ఆభరణాలు మరియు 2 తులాల బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లు తెలిపాడు. ఆ బంగారాన్ని జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తికి అమ్మి సొమ్మును ఖర్చు చేసినట్టు వెల్లడించాడు. వెండి వస్తువులలో కొంత భాగాన్ని హన్మకొండలో అమ్మి. మిగిలిన వాటిని తన వద్ద ఉంచుకున్నట్లు తెలిపాడు. కొండూరు కాంప్లెక్సలోని కిరాణా దుకాణం షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి రూ.20,000 నగదు దొంగతనం చేశాడు.స్కూల్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి ఒక ల్యాప్టాప్ బ్యాగ్ దొంగతనం చేశాడు. తర్వాత స్కూల్ పక్కన ఉన్న చిన్న పాపుల డోర్లు కూడా పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించాడు కానీ విలువైన వస్తువులు లేకపోవడంతో అక్కడినుండి తన ఆటోలో హన్మకొండకు పారిపోయాడు. తర్వాత బ్యాగ్ ఓపెన్ చేయగా అందులో ల్యాప్టాప్ లేకపోవడంతో ఖాళీ బ్యాగ్ను అవసరానికి ఉంచుకున్నాడు.అట్టి నల్ల రంగు ఖాళీ బ్యాగ్ను పోలీసులకు అప్పగించగా, వారు స్వాధీనంలోకి తీసుకున్నారు..ఎస్.ఎల్.ఎస్. జువెల్లరీ అండ్ వర్క్స్, కొండూరు కాంప్లెక్స్,జమ్మికుంటలోని డిస్కౌంట్ స్టోర్ మొబైల్ షాప్ వద్దకు వెళ్లి, షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనానికి ప్రయత్నించాడు. అయితే ఆ సమయంలో ప్రజలు అక్కడ సంచరిస్తుండటంతో, రాత్రి సుమారు 3.00 గంటల సమయంలో అక్కడి నుండి ఎస్.ఎల్.ఎస్. జువెల్లరీ షాప్ వద్దకి వెళ్లి షట్టర్ లిస్ట్ చేసి అందులో నుండి 5 గ్రాముల ముక్కు పుడకలు దొంగ తనము చేసుకొని అక్కడి నుండి అదే రాత్రి హన్మకొండ కు పారిపోయాడు.పోలీస్ వారు నేరస్థుడి నుండి 1.535 కిలో గ్రాము లా వెండి వస్తువులు, 5 గ్రాముల బంగారు ముక్కు పుడకలు నగదు38,500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

# లక్షలు వెచ్చించి గాలికొదిలేసిన ఆక్సిజన్ ప్లాంట్ వృధా అవుతున్న ప్రజాధనం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 5 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి: పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నప్పటికీ కొన్ని సౌకర్యాలు రోగులకు అందడంలో విఫలం అవుతున్నాయి. కార్పొరేట్ హాస్పిటల్ దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు లోపించడంతో నాణ్యమైన వైద్యం అందడంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పేద ప్రజలే ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు వస్తుంటారు కొన్ని అత్యవసర సమయాల్లో చికిత్స చేయడానికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేయడంతో బీద ప్రజలు ఎలా తీసుకెళ్లాలి ఎలా వైద్యం చేయించుకోవాలి అని మదన పడుతున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రిగా చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు నిత్యం 300 పైగా రోజు వైద్యం నిమిత్తం ఆసుపత్రికి వస్తుంటారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ , దంతాల డాక్టర్ చిన్నపిల్లల డాక్టర్ లు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉండడంతో గత ప్రభుత్వ ఆయాంలో సుమారు 70 లక్షల పైగా వ్యయంతో ఆసుపత్రి ఆవరణలో ఆక్సిజన్ ఉత్పత్తి చేసే ప్లాంటును ఏర్పాటు చేశారు. ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసినప్పటికీ అది అందుబాటులోకి రాలేదు . లక్షల రూపాయలు వెచ్చించి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆక్సిజన్ ప్లాంట్ అందుబాటులోకి వస్తే ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల ప్రాణాలు కాపాడేందుకు సంజీవనేలాగా ఉంటుందని ఇప్పటికైనా జిల్లా వైద్య ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఆక్సిజన్ ప్లాంటు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు



## తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ

విజయవాడ, హైదరాబాద్, నవంబర్ 5 కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని దేవాలయాలు కార్తీక శోభతో కళకళలాడుతున్నాయి. ఈ పవిత్రమైన రోజున ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు నదుల్లో పుణ్యస్నానాలు ఆచరించి, తమ ఇష్టదైవాలను దర్శించుకుంటున్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలోని గోదావరి నది ఒడ్డున ఉన్న పుష్కర్ ఘాట్‌కు వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు. గోదావరిలో కార్తీక స్నానం ఆచరించి, పవిత్రంగా దీపాలు వదిలారు. పుష్కర్ ఘాట్, దాని పక్కనే ఉన్న కోటి లింగాల ఘాట్లు శివనామస్మరణతో మార్మోగాయి. ఘాట్ సమీపంలోని శివాలయాలలో శివుడికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు.

# చేవెళ్ల బస్ ప్రమాదం విచారకరం.
# బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి ....




ఏ సమయంలో ఏం మాట్లాడాలో మాకు ఇంగిత జ్ఞానం ఉంది.
బీజాపూర్ జాతీయ రహదారి
2021లో మంజూరు అయింది.
కొంత మంది మర్రి చెట్లు కాపాడాలని ఎన్జీటీని ఆశ్రయించారు.
ఎన్జీటి నుంచి స్టే ను ఉపసంహరించే ప్రయత్నం చేయాలని రెండేళ్లుగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.
ప్రాజెక్ట్ డైరెక్టర్ నివేదిక ఇవ్వకపోగా
టైం పాస్ చేశారు.
ప్రపోజల్స్ ఎన్జీటికి సబ్మిట్ చేసి ఉంటే వర్క్ స్టార్ట్ అయ్యేది.
రెండేళ్లు కాలయాపన చేశారు
మేము రాజకీయాల కోసం మాట్లాడటం లేదు.
స్పీకర్,ముఖ్యమంత్రి ఈ రోడ్డు నుంచే వెళతారు...వాళ్లకు బాధ్యత ఎంత ఉందో అర్థం అవుతోంది.
ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి షార్ట్ టర్మ్ మెమోరీ లాస్ ఉంది.
చనిపోయిన కుటుంబాలు రోదిస్తుంటే రాజకీయాలు మాట్లాడుతున్నారు.
ఆయనకు ఇంగిత జ్ఞానం ఉందా
బిఆర్ఎస్ ను విమర్శిస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి...రెండేళ్లుగా ఎంపీగా ఉండి ఏం చేశారు.

**బీజేపీని ప్రజలు నమ్మకపోవటానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లాంటివాళ్లే కారణం**
**....మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్...**

ముఖ్యమంత్రికి జూబ్లీహిల్స్
ఎన్నిక మీద ఉన్న శ్రద్ధ ప్రజల
ప్రాణాల మీద లేదు.
బస్ ప్రమాదంలో చనిపోయిన వాళ్లను టోయింగ్ వాహనంలో తీసుకువెళతారా.
ఈ ప్రభుత్వానికి మానవత్వం ఉందా.
చెట్లను కాపాడటం ముఖ్యమా మనుషుల ప్రాణాలు ముఖ్యమా.
రోడ్లు బాగాలేక వికారాబాద్ నియోజకవర్గానికి పిల్లను ఇవ్వటం లేదన్న స్పీకర్ రెండేళ్లుగా ఏం చేస్తున్నారు.
ముఖ్యమంత్రి వీధి రౌడీ,గూండా అనుకుంటున్నాడా
ఏం భాష మాట్లాడుతున్నాడు.

**మంత్రివర్గం అంతా పల్లీ బఠానీలే.**
**...మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి...**

బస్ ప్రమాదంలో తాండూరుకు చెందిన 12 మంది చనిపోవటం బాధాకరం.
ఘటన జరిగి రెండు రోజులవుతున్నా కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరు బాధిత కుటుంబాలను కలవలేదు.
ముఖ్యమంత్రికి రాజకీయాలు, ఓట్లు తప్ప ప్రజలపై ప్రేమ లేదు.
కొండా విశ్వేశ్వర్ రెడ్డికి పిచ్చి పీక్ స్టేజ్ కు వెళ్లింది.
రోడ్డు పనులు వెంటనే మొదలుపెట్టకపోతే తాండూరు, వికారాబాద్ నుంచి పాదయాత్రగా వచ్చి సెక్రటేరియట్ ను ముట్టడిస్తాం.

# టీ-హబ్ స్థాపనతో హైదరాబాద్ స్టార్టప్ రాజధానిగా ఎదిగింది బి కేటీఆర్

**హైదరాబాద్ స్టార్టప్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా టీ-హబ్ మార్చింది.**
**టీ-హబ్ ఏర్పాటు ఐటీ శాఖ మంత్రిగా తాను చేసిన ఇష్టమైన కార్యక్రమాల్లో ఒకటి అన్న కేటీఆర్.**
**టీ-హబ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అభినందనలు తెలిపిన కేటీఆర్.**



నవంబర్ 5, 2015, టీ-హబ్ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని కేటీఆర్ గారు టీ-హబ్ వలన ఇది భారతదేశంలోని స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో అగ్రగామిగా తెలంగాణ ఎదగడానికి పునాది వేసిందన్నారు. కేసీఆర్ గారి దూరదృష్టి గల నాయకత్వంలో, మేము ఒక సమగ్రమైన ఆవిష్కరణల వ్యవస్థను (ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను) నిర్మించామని, ఇది హైదరాబాద్‌ను భారతదేశపు స్టార్టప్ రాజధానిగా మార్చిందని కేటీఆర్ అన్నారు.

ఒక సమగ్రమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేసే లక్ష్యంతో తాము చేపట్టిన విజన్‌లో టీ-హబ్ కేవలం మొదటి అడుగు మాత్రమే అని, దాని తర్వాత వీ-హబ్ (We-Hub), తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (TSIC), టీ-వర్క్స్ (T-Works), తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK), ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్, మరియు రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (RICH) వంటి సంస్థలను ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ఇవన్నీ తెలంగాణ ఇన్నోవేషన్ వ్యవస్థను సాటిలేనిదిగా తయారుచేశాయన్నారు. టీ-హబ్ ఏర్పాటు రోజున రతన్ టాటా గారు 'టీ-హబ్ ఆధునిక భారతదేశ ముఖచిత్రంగా నిలుస్తుంది' అని చెప్పిన మాటలను కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఒక విశాలమైన, విస్తృతమైన విజన్ పునాదిగా... ఒక చిన్న ఇంక్యుబేటర్‌గా ప్రారంభమై, ప్రస్తుత స్థాయికి టీ-హబ్ ఎదగడం ఒక గొప్ప ప్రయాణం అన్నారు. గత దశాబ్దంలో టీ-హబ్ సాధించిన విజయం ఐటీ మంత్రిగా తనకు అత్యంత గర్వించదగిన క్షణాలలో ఒకటి అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అనేక ఆవిష్కరణలను నడిపిస్తూ, వందలాది టెక్ స్టార్టప్‌లు వాటి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి స్ఫూర్తిని, బలాన్ని ఇస్తున్న టీ-హబ్‌ను, దాని ప్రస్థానాన్ని అభినందిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక జాతీయ సంఘం ఐ ఎఫ్ డబ్ల్యూ జె

**టిడబ్ల్యూజేఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు సౌడమల్ల యోహన్**
**ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూ జె 75 వజ్రోత్సవ సంబరాలు.**



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05**జర్నలిస్టుల సమస్యల పట్ల జాతీయ వ్యాప్తంగా 75 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఏకైక జాతీయ జర్నలిస్టు సంఘం ఐఎఫ్ డబ్ల్యూ జె అని హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ అన్నారు. బుధవారం రోజున తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ఫెడరేషన్ కార్యాలయంలో ఐ ఎఫ్ డబ్ల్యూ జే 75వ వజ్రోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు యోహన్ మాట్లాడుతూ దేశంలోనే ఐ ఎఫ్ డబ్ల్యూ జె తొలి జర్నలిస్ట్ యూనియన్ అని 1950 అక్టోబర్ 28 తేదీన ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అప్పటినుండి జర్నలిస్టుల సమస్యల పైన ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఫెడరేషన్ ముందుంది అని అన్నారు. దేశవ్యాప్తంగా 30 వేల పైగా జర్నలిస్టు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 20 రాష్ట్రాలతో పాటు శ్రీలంక నేపాల్ భూటాన్ లోని జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యల పైన అంతర్జాతీయ స్థాయిలో కూడా చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐ ఎఫ్ డబ్ల్యూ జె కొన్ని ప్రధాన డిమాండ్ లను ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తుంది అన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొడక్షన్ యాక్ట్ తక్షణ అమలు చేయాలని,జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని, దేశవ్యాప్తంగా కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఏబూసి సంపత్, జిల్లా నాయకులు అరికిల భానుచందర్, ఎండి ఖాజా ఖాన్, తోడేటి ఎల్లస్వామి,కందుకూరి రాజు, రచ్చ రవికృష్ణ, కండెం వంశీ, పెద్ది సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్ లోనే పేకాట

అదిలాబాద్, నవంబర్ 5, మనల్ని ఎవడ్రా ఆపేది అనుకున్నారో.. లేక మాకు తిరుగు లేదు అనుకున్నారేమో కానీ స్టేషన్‌నే పేకాట క్లబ్‌గా మార్చేశారు ఆ ఎక్సైజ్ పోలీసులు. అక్రమ మద్యపానంపై ఉక్కు పాదం మోపాల్సింది పోయి, మూడు పెగ్గులు.. ఆరు ముక్కలు.. అన్నట్టుగా పేకాటలో మునిగిపోయారు. సకుటుంబ సమేతంగా అన్నట్టుగా ఆఫీస్ స్టాఫ్ అంతా కలిసి దర్జాగా ఎక్సైజ్ కార్యాలయంలోనే పేకాట ఆడుతూ కెమెరాకు చిక్కారు. ఈ భాగోతం మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎక్సైజ్ కార్యాలయంలో చోటు చేసుకుంది.చెన్నూర్ ఎక్సైజ్ స్టేషన్ లో ఓ హెడ్ కానిస్టేబుల్ తో సహా మరో ఐదుగురు కానిస్టేబుళ్లు కలిసి పేకాట ఆడుతూ కెమెరాకు చిక్కారు. ఈ వీడియో , పేకాట ఆడుతున్న సిబ్బంది ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అసాంఘీక కార్యకలాపాలను నిర్మూలించే బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తున్న వారే ఇలా పేకాట ఆడటం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా ఈ ఎక్సైజ్ స్టేషన్ లో ఈ వ్యవహారం సాగుతుందని ఉన్నతాధికారులకు ఈ విషయం తెలిసినా చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ కార్యాలయాన్ని పేకాట క్లబ్ గా మార్చిన సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో లేదో చూడాలి..!

# శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో భక్తులు







**ప్రజాబలం జిల్లా ప్రతినిధి నవంబర్ 05 :** కార్తీక పౌర్ణమి రోజున మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని గూడెం గ్రామంలోని తెలంగాణ అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో వ్రతంలు, వేలాది భక్తులతో కిటకిటలాడిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం,ఈ దేవస్థానానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల భక్తులు తరరావడం జరిగింది.దీనికి గాను ఆర్టీసీ వారు స్పెషల్ బస్సులు వేయడం జరిగింది.మంచిర్యాల ఏసిపి,లక్షెట్టిపేట సిఐతో పాటు,జన్నారం,దండేపల్లి లక్షెట్టిపేట, హాజీపూర్ ఎస్సైల తోపాటు పోలీస్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలవకుండా భారీ గేట్లు ఏర్పాటు చేసుకొని క్యూల్ లైన్ ద్వారా భక్తులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆలయ అధికారి సంకాటల శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంతంలో అన్నవరం గా ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల భక్తులు తరరావడంతో జరిగింది,షిఫ్ట్ కు 2000 వేలపైగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు తారు రోడ్డు పై క్యూలైన్ ద్వారా భక్తులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.వికలాంగులకు,వీల్ చైర్,అంబులెన్స్ అంబులెన్స్,గుట్ట పైకి తీసుకెళ్లడం జరిగింది. భక్తి శ్రద్ధలతో భక్తులు,కార్తిక దీపాలతో,పూజించి దర్శనం చేసుకొని వచ్చిన వారికి వాటర్ సౌకర్యం,లైటింగ్ ఏర్పాట్లు,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.భక్తులకు లడ్డు,పులిహోర సరిపడ అందించడం జరిగింది, భక్తుల సహాయంతో మాకు సేకరించిన పోలీస్ సిబ్బందికి,భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ...ఉదయం సుమారు తెల్లవారుజాము నుండి దగ్గరలో ఉన్న గోదావరి నది తీరానికి వెళ్లి గంగ స్థానం ఆచరించి, గోదావరిలో దీపారాధన చేసి,దగ్గరలో ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం వెళ్లి కార్తీక దీపాలు వెలిగించి,భక్తి శ్రద్ధలతో స్వామిని దర్శించుకోని అన్నదాన కార్యక్రమం పాల్గొని కథ ప్రసాదాన్ని స్వీకరించి,లడ్డు పులిహోర తీసుకోవడం జరిగింది అని తెలిపారు. అంతేకాకుండా పోలీస్ సిబ్బంది,గుడి సిబ్బంది యూ పద్ధతిలో దర్శించుకుని ఏర్పాట్లు అని తెలిపారు.

# కాంగ్రేస్ పార్టీకి దిమ్మ తిరిగే జవాబు






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 5 నవంబర్ 2025** నవంబర్ 11 న జరగబోయే ప్రతిష్టాత్మక జూబ్లీహిల్స్ బై పోల్ ఎన్నికలల్లో కాంగ్రేస్ పార్టీకి ఓటర్లు చుక్కలు చూపిస్తున్నారని వారి రెండు సంవత్సరాల పాలనలో అవినీతి విలయ తాండవం ఆడుతున్నదనీ అందుకు బదులుగా ఓటు అనే ఆయుధంతో కాంగ్రెసు పార్టీకి దిమ్మ తిరిగే జవాబు చెప్పవలసిన గురుతర బాధ్యత తమపై ఉన్నదని స్థానిక ప్రజలు ముక్త కంఠంతో తెలియ పరుస్తున్నారనీ షేక్పేట డివిజన్ బూత్ నంబర్ 24 నుండి 30 వరకు బాధ్యతలను నిర్వహిస్తున్న యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పట్లోల్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యములో ఎన్నికల పర్యవేక్షణ కావిస్తున్న పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్, యాలాల కిరణ్, ఏం.బాబురావులు తెలియ పరుస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ యొక్క కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించడానికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న ప్రయత్నంలో భాగంగా స్థానిక నాయకులు మల్లికార్జున్, రవికుమార్, ఫయాజ్, విగ్నేష్, వాసవి, స్వప్న, అంకమ్మ, రాధిక, పుష్ప, అశోక్, రేఖా, ప్రభు, వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్ తది తరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# మామిడి తోటలో పాటించవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలు

### తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు
### శాస్త్రవేత్తలు డా,ఏ, నిర్మల, మరియు డా, కె, అరుణ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్, 05 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ మండలం పోతిరెడ్డిపల్లి, మరియు సంగుపేట్,గ్రామాలలో మామిడి తోటను, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్, ఏ, నిర్మల, మరియు డాక్టర్, కే, అరుణ, వీరు మామిడి తోటను పరిశీలించారు, ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, ఈ మాసంలో మామిడి తోటలో ముఖ్యంగా, పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, రైతులకు తెలియజేశారు, ప్రధానంగా ఈ మాసంలో, చేయవలసిన యాజమాన్య పద్ధతులు, మరియు ముందస్తు జాగ్రత్తలు, రైతులకు సూచించారు, అనంతరం రైతులకు,ఇన్ పూట్, డిస్ట్రిబ్యూషన్ కి సంబంధించి, రసాయన మందులు, పోషక ఎరువులు, పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో రైతులు నారాయణ,లక్ష్మణ్, పోచయ్య,( టి ఆర్ వి కె ) యంగ్ ప్రొఫెషనల్ (వైపిఐఎస్) శ్రీకాంత్, పాల్గొన్నారు....

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు
### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 05 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల కార్యాలయ ఆవరణలో, చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మలన్న గారి దుర్గారెడ్డి అన్నారు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు, మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, లబ్ధిదారులకు, అందజేయడం జరిగింది, పుల్కల్ మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు,44, మందికి ఇవ్వడం జరిగింది, సీఎం రిలీఫ్ ఫండ్,రూ,16. 56.500, చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే, ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పుల్కల్ తహసిల్దార్ కృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, డిసిసి డైరెక్టర్ రామచంద్ర రెడ్డి, గోవర్ధన్, లక్ష్మారెడ్డి, తలారి అంజయ్య, బోయిని శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి దుర్గయ్య, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మంతుర్ మాజీ సర్పంచ్ నర్సింలు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్, ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు ఇమ్రాన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నె విట్టల్, సంగమేశ్వర్ గౌడ్,సురేందర్ గౌడ్, గణపతి, లింగం, సాయిలు, మ్యాతరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

## ట్రంప్ కు కోలేకోలేని దెబ్బ
## పార్టీకి దక్కని ప్రాధాన్యం

న్యూయార్క్, నవంబర్ 5, (న్యూస్ పల్స్) అమెరికాలో జరిగిన 2025 స్థానిక ఎన్నికల్లో డెమోక్రట్ పార్టీకి ఘన విజయం లభించింది. వర్జీనియా, న్యూ జెర్సీ గవర్నర్ ఎన్నికలు, న్యూయార్క్ సిటీ మేయర్ రేసు సహా ముఖ్యమైన పోటీలలో డెమోక్రట్లు మొత్తం స్వీప్ చేశారు. ఇది రెండోసారి అధ్యక్షుడైన డొనాల్డ్ ట్రంప్‌కు మొదటి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఫెడరల్ ప్రభుత్వ షట్‌డౌన్, ఆర్థిక సమస్యలు, ట్రంప్ విధానాలపై అసంతృప్తి కారణంగా ఓటర్లు డెమోక్రట్ల వైపు మొగ్గు చూపారు. ఈ ఎన్నికలు ట్రంప్ రెండో టర్మ్ ప్రారంభానికి మొదటి పెద్ద టెస్ట్‌గా మారాయి. వర్జీనియాలో డెమోక్రట్ అబిగెయిల్ స్పాన్‌బర్గర్ రిపబ్లికన్ విన్సమ్ ఎర్ల్–సియర్స్‌ను ఓడించి గెలిచి, వర్జీనియా చరిత్రలో మొదటి మహిళా గవర్నర్‌గా చరిత్ర సృష్టించింది. ఓటర్లు ఫెడరల్ వర్క్‌ఫోర్స్ లేఅవుట్లు, షట్‌డౌన్ ప్రభావాలపై ఆగ్రహం చూపారు. న్యూ జెర్సీలో కూడా డెమోక్రట్ మికీ షెరిల్ ట్రంప్ ఎండోర్స్‌మెంట్ పొందిన రిపబ్లికన్ జాక్ సియాటరెల్లిని ఓడించారు. 1961 తర్వాత మొదటిసారి ఒకే పార్టీ మూడు వరుసగా గవర్నర్ పదవులు దక్కించుకుంది. షెరిల్ రెండో మహిళా గవర్నర్‌గా రికార్డు సృష్టించారు. న్యూయార్క్ సిటీ మేయర్ రేసులో డెమోక్రట్ జోరాన్ మమ్దానీ ఇండిపెండెంట్ ఫార్మర్ గవర్నర్ ఆండ్రూ కుమో, రిపబ్లికన్ కర్టిస్ స్లివాను ఓడించి గెలిచారు. ట్రంప్ ఈ ఫలితాలను సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శించారు. న్యూయార్క్ మమ్దానీ విజయాన్ని "డిసాస్టర్" అని, బ్యాలెట్ ప్రాసెస్‌ను "స్కామ్" అని పిలిచారు. ట్రంప్ తన హోమ్ టౌన్‌లో ఈ ఓటమి తీవ్రంగా తీసుకుని, ఫెడరల్ ఫండింగ్ ఉపసంహరించుకుని, సిటీని టేకోవర్ చేస్తానని హెచ్చరించారు. డెమోక్రట్ లీడర్లు ఈ విజయాన్ని "ట్రంప్ అజెండాపై పెద్ద ఓటమి"గా చూస్తున్నారు. మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా భవిష్యత్ వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. ఓటర్లు ఎకానమీ, లివింగ్ కాస్ట్‌లు, హౌసింగ్, ఫెడరల్ కట్స్‌పై ఆందోళన వ్యక్తం చేసిన వైనం ఓటింగ్ లో బయటపడింది. వచ్చే ఏడాది అమెరికాలో మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఫలితాల ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని ట్రంప్ భయపడుతున్నారు.

# సర్వజ్ఞ ప్రతిభకు కళా ఉత్సవ్ నిదర్శనం
# విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 05 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల వీడిఓస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక కళా ఉత్సవ్ (కళ ఉత్సవ్) పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి సంస్థ కీర్తిని ఇనుమడింపజేశారు వివిధ కళా రంగాల్లో అద్భుత ప్రదర్శనలిచ్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు స్కిట్ విభాగం లో ప్రథమ స్థానం వాయిద్య సంగీతం విభాగంలో ద్వితీయ స్థానం శాస్త్రీయ సనాతన విభాగంలో ద్వితీయ స్థానం డ్రాయింగ్ విభాగంలో ద్వితీయ స్థానం. ఈ విభాగాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి నుండి నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ మన విద్యార్థులు జిల్లా స్థాయిలో చూపిన ఈ అద్భుత ప్రతిభ పాఠశాలకు మంచి పేరును తీసుకురావడమే కాకుండా వారి భవిష్యత్తుకు చక్కటి మార్గనిర్దేశం చేస్తుంది. ప్రతి విద్యార్థిలోని కళా నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించడంలో సర్వజ్ఞ పాఠశాల ఎప్పుడూ ముందుంటుంది. రాష్ట్ర స్థాయిలో కూడా మన విద్యార్థులు విజయం సాధించి, పాఠశాల కీర్తిని మరింత పెంచుతారని ఆశిస్తున్నాను.%శ్రీ% అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయులు విజేతలకు అభినంధనలు తెలియజేశారు

## గ్రంథాలయం స్టడీహాల్ ను ప్రారంభించిన కూరాకుల



**ఖమ్మం నవంబర్ 05 (ప్రజాబలం బ్యూరో)** గోకుల కృష్ణ సేవా సమితి భవనంలో గ్రంథాలయం,స్టడీ హాల్, గెస్ట్ రూములు, డైనింగ్ హాల్ ప్రారంభోత్సవం చేసిన మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ ఖమ్మం మధుర నగర్ లో గోకుల్ కృష్ణ సేవా సమితి ట్రస్ట్ భవనంలో ఇప్పటికే రాయితీతో బీసీ విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం కల్పిస్తూ సేవలు నిర్వహిస్తున్న ట్రస్ట్ చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ మరో ముందడుగు వేసి బుధవారం గ్రంథాలయం ,స్టడీ హాల్, నూతన డైనింగ్ హాల్, కిచెన్ తదితర రూములు నిర్మాణం చేసి విద్యార్థుల సౌకర్యార్థం మరిన్ని సేవలను అందించేందుకు కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని ప్రారంభించారు. బుధవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో హాస్టల్ తో పాటు గ్రంథాలయం, ఇంటర్నెట్, కంప్యూటర్ సేవలు తదితర సౌకర్యాలను బీసీ విద్యార్థులకు అందుబాటులో ఉంచి వారిని ఉన్నత స్థాయిలోకి తీసుకొచ్చేందుకు మా వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, దీనికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఇప్పటికే సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ వేర్ల వరప్రసాద్ యాదవ్, ట్రస్టు సభ్యులు పాశం వెంకయ్య యాదవ్, తెలంగాణ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోటి లింగయ్య యాదవ్, గుమ్మా రోశయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, జిల్లా నాయకులు చిత్తారు శ్రీనివాసరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు భారీ మల్సూర్ యాదవ్


ట్రస్టు నిర్వాహకులు

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది



**ఖమ్మం నవంబర్ 05 (ప్రజాబలం బ్యూరో)** మేరా యువ భారత్ ( మినిస్ట్రీ అఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ) వారి సహకారంతో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ వారు బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. అబ్బాయిలకు కబడ్డీ, బ్యాడ్మింటన్ (షటిల్), పరుగు వంటి క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా డివైఎస్ఓ ( జిల్లా యువజన మరియు క్రీడా సంస్థ ) అధికారి టీ. సునీల్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల జ్ఞాపకశక్తి పెంపొందించడం, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం, మరియు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండడం వంటి మానసిక ఉల్లాసం ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని టి. సునీల్ రెడ్డి అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు టీ. సునీల్ రెడ్డి మరియు యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్ వారి చేతుల మీదుగా మొదటి మరియు ద్వితీయ బహుమతులు మెడల్స్, సర్టిఫికెట్స్, షీల్డ్ ఇవ్వడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న జమ్మికుంట పోలీసులు
## సమాచారం అందుకున్న తక్షణమే స్పందించిన
## జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 5** జమ్మికుంట మండలానికి చెందిన రాజేందర్ అనే రైతు తను ఆరు గాలం కష్టపడి ధాన్యాన్ని పండించి మార్కెట్ కు తరలిస్తున్న తరుణంలో టాక్టర్ అదుపుతప్పి జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ పైన బస్తాలు కింద జారీ పడిపోయారు.దిక్కు తోచని స్థితిలో ఉన్న రైతు సమాచారం అందుకున్న జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తక్షణమే స్పందించి పోలీస్ సిబ్బందిని ఘటన స్థలానికి పంపించారు.నిమిషాల్లో అక్కడికి చేరుకున్న ఎస్ఐ సతీష్ తను స్వయంగా వడ్ల బస్తాలు మోస్తూ టాక్టర్ పై ఎక్కించారు. ఆపద కాలంలో రైతుకు సహాయం చేసి జమ్మికుంట ఎస్సై సతీష్ శభాష్ పోలీస్ అనిపించుకున్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### కాంగ్రెస్ అభ్యర్థి అఖండ విజయం ఖాయమని ధీమా



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 05(ప్రజాబలం)** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం..కొల్లూరు డబల్ బెడ్రుమ్ ఏరియాలో కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్నారు. ప్రజల వద్దకు వెళ్లి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని విమర్శించారు. అర్హులందరికీ రేషన్ కార్డులిచ్చి సన్న బియ్యం అందజేస్తున్నామని, ఉచిత విద్యుత్.. తదితర పథకాలతో ఎంతో లబ్ధి కలుగుతోందని ప్రజలకు



వివరించారు. జూబ్లీహిల్స్ ప్రజల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే ఉందని.. ఇక్కడ నవీన్ యాదవ్ అఖండ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, సీనియర్ నేత సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


## ముగిసిన కంపెనీ లెవల్ సాంస్కృతిక పోటీలు

### మొదటి బహుమతి కైవసం చేసుకున్న నీలాల శ్రీనివాస్ బృందం









**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 5:**మందమర్రి ఏరియాలోని సి.ఈ.ఆర్ క్లబ్ లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (కల్చరల్) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు వివిధ విభాగాలలో జరిగిన కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలు ముగిశాయి. ఈకార్యక్రమములో గెలుపొందిన విజేతలకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో గెలిచిన విజేతలు కోల్ ఇండియాలో పాల్గొనడం జరుగుతుందని వారు అన్నారు. కోల్ ఇండియాలో జరిగే పోటీలలో కూడా గెలుపొంది సంస్థకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు అన్నారు. ఫోక్ డాన్స్ లో మందమర్రి అండ్ బెల్లంపల్లి ఏరియా నీలాల శ్రీనివాస్ బృందం మొదటి బహుమతి గెలుపొందడం ఎంతో సంతోషమైన విషయమని వారు అన్నారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్ సీనియర్, పి.ఓ,మరియు ఏరియాల క్రీడల సూపర్వైజర్లు డి.జాన్ వెస్లీ, సి.హెచ్ అశోక్,ఎం.నరేందర్ రెడ్డి, పరస శ్రీనివాస్, హెచ్. రమేష్, మందమరి ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ మరియు అన్ని ఏరియాల కల్చరల్ కోఆర్డినేటర్లు, కళాకారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మరికాసేపట్లో బీహార్ పోలింగ్

పాట్నా, నవంబర్ 5, (న్యూస్ పల్స్)బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన తొలి దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారం 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, పలువురు ప్రముఖ నేతల భవితవ్యం తేలనుంది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు పోలింగ్‌పైనే కేంద్రీకృతమైంది. ముఖ్యంగా హోరాహోరీ పోరు నెలకొన్న కీలక నియోజకవర్గాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేబినెట్‌లోని 16 మంది మంత్రులు ఈ దశలో తమ స్థానాలను నిలబెట్టుకునేందుకు పోటీ పడుతున్నారు. వీరిలో 11 మంది బీజేపీ కోటాకు చెందినవారు కాగా, ఐదుగురు జేడీ(యూ) మంత్రులు ఉన్నారు. ఈ ఎన్నికలు నితీశ్ ప్రభుత్వ పాలన, విశ్వసనీయతకు ఒకరకంగా అగ్నిపరీక్షగా మారాయి. మరోవైపు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఆయన సోదరుడు, జనశక్తి జనతాదళ్ అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్ కూడా తమ స్థానాల్లో గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు.

అభ్యర్థులు, ఆసక్తికర పోరు

ఈ ఎన్నికల్లో పలు నియోజకవర్గాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ముంగేర్ జిల్లాలోని తారాపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఆర్జేడీ అభ్యర్థి అరుణ్ కుమార్ షాతో పాటు, జన్ సురాజ్, జన్ తంత్రిక్ జనతాదళ్ అభ్యర్థులు కూడా బరిలో ఉండటంతో చతుర్ముఖ పోరు నెలకొంది. వైశాలి జిల్లాలోని రాఘోపూర్, తేజస్వి యాదవ్ కుటుంబానికి కంచుకోటగా ఉంది. ఇక్కడ ఆయన ఎన్డీయే అభ్యర్థి సతీశ్ యాదవ్‌ను ఢీకొంటున్నారు.పాట్నా రూరల్ పరిధిలోని మొకామా స్థానం, దులార్‌చంద్ యాదవ్ హత్య కేసు నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక్కడ జేడీ(యూ) నుంచి అనంత్ సింగ్, ఆర్జేడీ నుంచి వీణా దేవి పోటీ పడుతున్నారు. ఇద్దరూ బలమైన రాజకీయ కుటుంబాలకు చెందిన వారు కావడంతో పోరు రసవత్తరంగా మారింది.ఈ ఎన్నికల్లో కళారంగానికి చెందిన ప్రముఖులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రముఖ జానపద గాయని మైథిలి ఠాకూర్‌ను బీజేపీ దర్భంగా జిల్లాలోని అలీనగర్ నుంచి బరిలోకి దించింది. ఆమె ఆర్జేడీ అభ్యర్థి వినోద్ మిశ్రాతో తలపడుతున్నారు. మిథిలాంచల్ ప్రాంతంలో మైథిలికి ఉన్న ప్రజాదరణ ఆమెకు ఎంతవరకు కలిసొస్తుందో చూడాలి. భోజ్‌పురి సూపర్ స్టార్ కేసరి లాల్ యాదవ్ సారన్ జిల్లాలోని ఛాప్రా నుంచి ఆర్జేడీ తరఫున పోటీ చేస్తున్నారు.ఇక, లఖిసరాయ్‌లో ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా కాంగ్రెస్ అభ్యర్థితో తలపడుతూ వరుసగా మూడో విజయంపై కన్నేశారు. బేగుసరాయ్‌లో బీజేపీ అభ్యర్థి కుందన్ కుమార్‌కు, కాంగ్రెస్‌కు చెందిన అమితా భూషణ్‌కు మధ్య పోటీ నెలకొంది. ఇక్కడ కుల సమీకరణాలు కీలకం కానున్నాయి. పాట్నాలోని పట్టణ నియోజకవర్గమైన బకీపూర్‌లో బీజేపీ నేత నితిన్ నబిన్ మరోసారి పోటీ చేస్తున్నారు.

## నవంబర్ 7, 8 మరియు 9 తేదీల్లో ICFAI లా స్కూల్, హైదరాబాద్ నిర్వహిస్తున్న మోడల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్




ICFAI లా స్కూల్, హైదరాబాద్ నిర్వహిస్తున్న మోడల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (Model COP) కార్యక్రమం 2025 నవంబర్ 7, 8 మరియు 9 తేదీల్లో IFHE క్యాంపస్‌లో జరుగనున్నది. ఈ వేడుక గ్లోబల్ పర్యావరణ సవాళ్లపై సంభాషణ, రాజనీతిక చర్చలు మరియు విధాన నిర్మాణానికి ఉత్తేజభరిత వేదికగా నిలవనుంది.

ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను చేర్చుతూ, గౌరవనీయులు శ్రీ మర్రి శశిధర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా ఆరంభ కార్యక్రమాన్ని అలంకరించనున్నారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగిన ప్రజా నేతగా, ఆయన సాన్నిధ్యం పాల్గొనే విద్యార్థులకు ప్రేరణనిచ్చి, స్థిరత్వం మరియు వాతావరణ చర్యలపై చర్చలను మరింత సమృద్ధిగా చేస్తుంది.



ఈ కార్యక్రమాన్ని సాక్షం సోషియల్ రెస్పాన్స్‌బిలిటీ క్లబ్ మరియు GAIA - ఎన్‌విరాన్‌మెంటల్ క్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. మోడల్ COP, అంతర్జాతీయ చర్చా ప్రక్రియను అనుకరించే విధంగా రూపుదిద్దుకుంది. దీని ద్వారా విద్యార్థులు వాతావరణ పాలన, పర్యావరణ న్యాయశాస్త్రం, గ్లోబల్ పాలసీ మేకింగ్ వంటి అంశాలపై సృజనాత్మకంగా, విమర్శనాత్మకంగా ఆలోచించే అవకాశం పొందుతారు. ఇది సంస్థ యొక్క అనుభవాధారిత విద్య మరియు సామాజిక బాధ్యత పట్ల నిబద్ధతను సూచిస్తోంది.

భారతదేశంలోని వివిధ పాఠశాలలు, అండర్‌గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యాసంస్థల నుండి విద్యార్థులు పాల్గొననుండడంతో, ఈ కార్యక్రమం స్థిరమైన భవిష్యత్తు కోసం అవగాహన, చర్చ మరియు సామూహిక పరిష్కారాలను పెంపొందించే ప్రముఖ విద్యా వేదికగా నిలవనుంది.

ప్రీ–ఈవెంట్ కార్యక్రమాలు

మోడల్ COP ప్రారంభోత్సవానికి ముందస్తుగా, నేడు లా విద్యార్థులు ఫ్లాష్ మొబ్ నిర్వహించి, అధికారిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలు విద్యార్థులు, అధ్యాపకుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించాయి.

ఈ కార్యక్రమానికి హాజరైన గౌరవనీయులు:

ప్రొ. రవి శేఖర్ రాజు డైరెక్టర్, ICFAI లా స్కూల్

ప్రొ. డా. Md. అక్బర్ ఖాన్ అసోసియేట్ డీన్

డా. ఏ. అరుణ్ కుమార్ అసిస్టెంట్ డీన్ (స్టూడెంట్ యాక్టివిటీస్)


డా. ఐ.V.N%. మూర్తి %- GAIA క్లబ్ కో ఆర్డినేటర్

మిస్టర్ హృదయ్ తేజ సాక్షం క్లబ్ కో ఆర్డినేటర్

వారి హాజరు విద్యార్థులను ప్రేరేపించి, ప్రీ–COP కార్యక్రమాలకు ప్రత్యేకతను చేర్చింది.

## రాజన్న నిత్యాన్నదాన ట్రస్ట్ కు లక్ష రూపాయల విరాళం.





SRI RAJA RAJESHWARA NITYANNADANA CHARITABLE TRUST
VEMULAWADA - 505 302. RAJANNA SIRICILLA DIST. (TELANGANA STATE)
(Owned by: S.R.R. Devasthanam, Vemulawada.) (Regd No. 5/2005)
NITYA ANNADANA SCHEME
S. No. 4796 Date : 5/11/2025
Smt. / Sri ..........
W/o. / H/o. ..........
Father's Name ..........
Permanent Address ..........
Towards Nityanna Danam Scheme to be doner on Date or Thithi..........
Rs. ........ Inwards..........
SUPERINTENDENT
Chairman
Sri Raja Rajeshwara Nityannadana Charitable Trust

**వేములవాడ టౌన్,(ప్రజాబలం),** బుధవారం రోజున హైదరాబాద్ వాస్తవ్యులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టి ఎన్ జి ఓ ఎస్) కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ బిమాలతి దంపతులు కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ వేములవాడ రాజన్న ఆలయం లో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన ట్రస్టుకు 100,000/బి(ఒక లక్ష రూపాయలు) విరాళం అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు సంజీవ్ కుమార్ కు ఈ విరాళాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ ఎదుటే ఆత్మహత్య

హైదరాబాద్, నవంబర్ 5, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వ్యక్తులు జరిమానా కడతారు. మొదట చాలా మంది తమను వదిలేయాలని కోరతారు. తాము తాగలేదని కొందరు బుకాయిస్తారు. అయితే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికిన ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్ ఎదుటే నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది.మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మౌలాలి ప్రాంతంలో గల కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట దారుణం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన సింగిరెడ్డి మిాన్ రెడ్డి (32) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. నిన్న అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో మిాన్ రెడ్డి తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేగింది.సింగిరెడ్డి మిాన్ రెడ్డి దమ్మాయిగూడ నివాసిగా పోలీసులు గుర్తించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో అతనికి బ్రీత్ అనలైజర్‌లో 120 రీడింగ్ వచ్చినట్లు కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. అయితే, పోలీసులు వ్యవహరించిన తీరుపై మనస్తాపం చెంది అతను ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నాడని ప్రచారం జరుగుతోంది.పోలీసులు మిాన్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుటే ఆత్మహత్య చేసుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# చాయ్ చేసిన ఎంపీ మల్లు రవి



నేడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకై గడప గడప కీ తిరిగి కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణ రావు బోరబండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ,ఎమ్మెల్యే లు వంశీకృష్ణ గారు,యశశ్విని రెడ్డి గారు, బాల్ రామ్ నాయక్

ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ గత 10యేండ్లు గా జూబ్లీహిల్స్ నియోజకవర్గలో BRS పార్టీ అధికారం లో ఉండి జూబ్లీహిల్స్ ప్రజలకు గాలికి



వదిలేసింది అని, కాంగ్రెస్ పార్టీ అధికారలో వచ్చిన 2సంవత్సరాలలోనే బోరబండ డివిజన్ లో 200 కోట్ల నిధులతో రోడ్లు,డ్రైనేజి వ్యవస్థ ను బాగుచేస్తున్నారని తెలియజేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గనికి అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ విజయ్ బాబు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయం వద్ద దాతల సహకారంతో 250 మందికి అన్నదానం.

### కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదానం తో పాటు అరటి పండ్లు, స్వీట్ల పంపిణీ.

### 1657 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన సేవలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1657 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా దాతలు అందించిన సహకారంతో వేములవాడ రాజన్న ఆలయం వద్ద 250 మంది పేదలకు, రాజన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం తో పాటు అరటి పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, నేటి అన్నదాతలుగా డాక్టర్ వరప్రసాద్‌బిశ్వేతా దంపతులు మరియు కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో వంద మందికి, అలాగే కార్తీక పౌర్ణమి సందర్భంగా ఖతర్ లో ఉంటున్న దుర్గా చంద్రశేఖర్‌బిరేణుక దంపతులు మరియు కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో మరో వంద మందికి, ద్వారకా శేఖర్-శ్రీదేవి దంపతులు అందించిన సహకారంతో మినరల్ వాటర్ బాటిల్స్, అమెరికాలో ఉంటున్న కోడలు పుట్టినరోజు సందర్భంగా ఉగిలే అమ్మాయి మరియు కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో స్వీట్లు పంపిణీ కార్యక్రమం గుప్త దాత అందించిన సహకారంతో అరటి పండ్లు, స్వీట్ల పంపిణీ, పుట్టినరోజు సందర్భంగా వజ్జల పద్మబిరాజేందర్ శర్మ దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ సహకారంతో నేటి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు మధు మహేష్ తెలియజేశారు. ఎవరైనా దాతలు మరి వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ కు విరాళాలు అందించే దాతలు 9246939388 సెల్ నెంబర్ సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ బెజ్జంకి మహేందర్, గొంగళ్ల రవికుమార్, వోద్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, సగ్గు రాహుల్, ఉగిలే అమ్మాయి, గౌరవేణి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# హనుమాజీపేటలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు డీ. మూడపల్లి వాసికి తీవ్ర గాయాలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామ శివారులో మంగళవారం రోజున రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు వేగంగా ఢీకొనడంతో చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన దేవయ్య (58) అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దేవయ్య హనుమాజీపేట గ్రామం నుండి తన స్వగ్రామమైన మూడపల్లికి ద్విచక్ర వాహనంపై వెళుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రెండు ద్విచక్ర వాహనాలు వేగంగా వచ్చి ఒకదానికొకటి ఎదురెదురుగా ఢీకొట్టడంతో దేవయ్య రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. రుద్రంగికి చెందిన 108 అంబులెన్స్ సిబ్బంది, ఈ ఎం టి ప్రశాంత్ కుమార్ మరియు పైలెట్ నరేందర్ త్వరగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన దేవయ్యకు సంఘటన స్థలంలో ప్రధమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆలస్యం చేయకుండా బాధితుడిని వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం దేవయ్య వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై వేములవాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు భద్రత నియమాలను వాహనదారులు తప్పకుండా పాటించాలని, పోలీసులు వాహనదారులకు సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్ సీటు బెల్టు ధరించాలని, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే వాహనదారుల ప్రాణాలు కోల్పోకుండా ఉంటుందని పోలీసులు తెలిపారు.





**నాంపల్లి గాంధీవన్ ప్రజాబలం ప్రతినిధి:** మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి మొదటి సారి గాంధీభవన్ విచ్చేసిన మహమ్మద్ అజారుద్దీన్‌కు పుష్పగుచ్ఛాలచ్చి స్వాగతం పలికిన ఎఐసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ ,బాబురావ్ తదితరులు

# బీజేపీ ఎంపీ ఇంటిని ముట్టడించిన బీఆర్ఎస్

అదిలాబాద్ , నవంబర్ 5,పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ భగ్గుమంది. ఈ విధానాలను నిరసిస్తూ ఆ పార్టీ నేతలు బీజేపీ ఎంపీ నగేశ్ ఇంటిని ముట్టడించారు. ఈ నిరసన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళితే.. మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీ నగేశ్ నివాసం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. సీసీఐ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళనకారులను అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు ప్రయత్నించగా, బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం మాజీ మంత్రితో పాటు ఇతర నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



సీఎం రేవంత్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ లో చేరిన ఎర్రగడ్డ బీఆర్ఎస్ సీనియర్ నేత షరీఫ్ ఖురేషి.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కంటోన్మెంట్ ఎంఎల్ఏ శ్రీ గణేష్.

# రాహూల్ కు ఈసీ ఘాటూ రిప్లై

పాట్నా, నవంబర్ 5, (న్యూస్ పల్స్) ఓట్ల చోరీ అంశంపై 'హైడ్రోజన్ బాంబు' పేరిట కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించగా, కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిస్పందించింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని, బ్రెజిల్ మోడల్‌కు కూడా ఇక్కడ ఓటు ఉందని ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఈసీ స్పందించింది.రాహుల్ గాంధీ ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? చెప్పాలని ఈసీ ప్రశ్నించింది. గత ఏడాది హర్యానాలో ఎన్నికలు జరిగాయని, వాటికి ముందు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని తెలిపింది. పోలింగ్ స్టేషన్‌లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది.

రాహూల్ ఏమన్నాడంటేహర్యానా ఎన్నికల్లో భారీగా అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఉదయం 'హైడ్రోజన్ బాంబ్' పేరుతో మీడియాతో లైవ్ ఏర్పాటు చేసి హర్యానా ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించిన వివరాలను ప్రదర్శిస్తూ వివరించారు.హర్యానాలోని ప్రతీ ఎనిమిది మంది ఓటర్లలో ఒకరు ఫేక్ ఓటరేనని రాహుల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మొత్తంగా 12.5 శాతం మంది ఫేక్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. బ్రెజిల్ కు చెందిన మోడల్ ఒకరు హర్యానా ఎన్నికల్లో సీమ, స్వీటీ, సరస్వతి పేరుతో మూడుసార్లు ఓటేసిందని ఆయన చెప్పారు. ఒకే మహిళ, ఒకే ఫొటోతో వేర్వేరు పోలింగ్ బూత్ లలో వంద ఓట్లు వేసిందన్నారు. రాహుల్ గాంధీ సాక్ష్యాలతో పాటుగా ఈ ఆరోపణలు చేశారు.ఓటర్ జాబితాలోని తప్పులను స్క్రీన్ పై ప్రదర్శిస్తూ.. పోలింగ్ సందర్భంగా బూత్ లెవల్ నుంచే అక్రమాలు జరిగాయని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ తలుచుకుంటే ఓటర్ జాబితాలోని ఈ అక్రమాలను కేవలం క్షణాల వ్యవధిలో తొలగించగలదని అన్నారు. అయితే, కేంద్రంలోని బీజేపీకి ఈసీ వంతపాడుతూ అక్రమాలకు కొమ్ముకాస్తోందని రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు.ఓటు హక్కు నమోదుకు హౌస్ నెంబర్ తప్పనిసరి కావడంతో ఇళ్లు లేని నిరుపేదలకు ఇబ్బంది కలుగుతోందని ఈసీ ఓ కొత్త రూల్ తీసుకొచ్చిందని రాహుల్ గుర్తు చేశారు. ఇల్లు లేని నిరుపేదలు ఓటు హక్కు నమోదు సమయంలో ఇంటి నెంబర్ ను 'జీరో' గా పేర్కొనే వెసులుబాటు కల్పించిందని చెప్పారు. అయితే, ఈ విధానం వెనక నిరుపేదలకు ఓటు హక్కు కల్పించాలనే సదుద్దేశం కన్నా అక్రమ ఓటర్లు, ఫేక్ ఓటర్లకు జాబితాలో చోటు కల్పించాలనే దురుద్దేశమే ఉందని రాహుల్ విమర్శించారు.ఎన్నికల జాబితాలో ఇంటి నెంబర్ జీరోగా పేర్కొన్న పలు ఓటర్ల ఇళ్లను తన టీమ్ ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిపిన ఈ పరిశీలనలో సంచలన విషయాలు బయటపడ్డాయని రాహుల్ చెప్పారు. ఇంటి నెంబర్ జీరోగా పేర్కొన్న ఓ నిరుపేద ఇల్లు ఇదేనంటూ స్క్రీన్ పై ఓ భారీ భవంతిని చూపించారు. ఇంత పెద్ద భవనానికి ఇంటి నెంబర్ లేదని, ఈ ఇంటి యజమాని పేరు సహా పలువురు అక్రమార్కులకు ఇదే విధంగా ఓటు హక్కు కల్పించారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com